E KABURU - Digital News Paper E-PAPER

# ఈ-కబురు

@ekaburu.com

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

హైదరాబాద్ (తేదీ) 31-05-2026 (వారం) ఆదివారం సంపుటి: 02 || సంచిక:148 || పేజీలు–6 www.ekaburu.com




## భారీ ఉగ్రకుట్ర భగ్నం

02



03

## సైనిక దళాల ఏకీకరణ అత్యవసరం!

- వివిధ దళాలు, కోస్ట్ గార్డ్ సామర్థ్యాలను మిళితం చేయాలి
- నావల్ థియేటర్ కమాండ్‌ను ఏర్పాటు చేసుకోవాలి
- భారత నావికాదళం చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె. త్రిపాఠి సూచన



## 'అదే జరిగితే...ఎన్నికల్లో

# పోటీ చేయం

- మోటార్లకు మీటర్లు పెడితే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయం
- మేము ఉచిత విద్యుత్ కొనసాగిస్తే..
- బీఆర్ఎస్ ఎన్నికలకు దూరంగా ఉంటుందా?
- బీఆర్ఎస్ కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్

**ఈ కబురు, హైదరాబాద్:**

భారత రాష్ట్ర సమితికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మోటార్లకు మీటర్లు పెడితే, రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేస్తే.. తాము ఎన్నికల్లో పోటీ చేయబోమన్నారు. తాము ఉచిత విద్యుత్ కొనసాగిస్తే.. బీఆర్ఎస్ ఎన్నికలకు దూరంగా ఉంటుందా? అని సవాల్ విసిరారు. రైతుల ముసుగులో కేసీఆర్ రాజకీయ లబ్ధికి యత్నిస్తున్నారని ఆరోపించారు. "అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నాం. ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని దీనికి కనెక్ట్ చేస్తున్నాం. రైతు డిస్కంతో జవాబుదారీతనం పెరుగుతుంది. మేం ఏడాదికి రూ.70 వేల కోట్లు అప్పు చేస్తే.. రూ.95 వేల కోట్ల అప్పు తీరుస్తున్నాం. మేం తీరుస్తున్న అప్పుల గురించి హరీశ్‌రావు చెప్పడం లేదు. రూ.54 వేల కోట్లు అప్పులు తీసుకుంటామని ముందే చెప్పాం. ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటి అప్పులు చేయడానికి అనుమతి లేదు.

మిగతా 2లో

సీఎల్పీ నేతగా

## డీకేఎస్ ఏకగ్రీవం

- ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించిన రాష్ట్ర గవర్నర్
- 3న కర్ణాటక నూతన సీఎంగా శివకుమార్ ప్రమాణ స్వీకారం



02



## ధాన్యం కొనుగోళ్లలో విఫలమై కేంద్రంపై విమర్శలా?

02

ముష్కిన్ చెరువు కబ్జాలపై

## హైడ్రా కొరడా

- ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన పదుల కొద్దీ షెడ్లు నేలమట్టం
- భూమి విలువ రూ.5,500 కోట్లని అంచనా



మిగతా 2లో

## కాంగ్రెస్ హామీలు గాల్లో.. కాంట్రాక్టులు కార్పొరేట్ల చేతుల్లో

- 72 శాతం హామీ.. 72 పైసలూ దక్కలేదు!
- జీవో 17తో బడుగుల కాంట్రాక్టులకు తాళం
- కాంట్రాక్టులన్నీ పెద్దలకే.. చిన్నోళ్లకు శూన్యం!
- బంధుప్రీతితో బడుగు కాంట్రాక్టర్లకు ద్రోహం: కేటీఆర్

03





# యోగాంధ్ర @2026

- జూన్ 7 నుంచి 14 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర
- రాజధాని అమరావతిలో 25 వేల మందితో రాష్ట్ర స్థాయి కార్యక్రమం
- వెయ్యి మందితో జిల్లా కేంద్రాల్లో యోగా ఈవెంట్స్
- రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు కోటి మంది పాల్గొనేలా కార్యాచరణ
- యోగాంధ్ర 2026 పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**ఈ-కబురు,,అమరావతి, మే 30:**

రాష్ట్రంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, ఘనంగా యోగాంధ్ర 2026 నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా డే నిర్వహణకు సంబంధించి మంత్రులు, అధికారులతో సీఎం సమీక్ష చేశారు. ఈ సందర్భంగా యోగాంధ్ర 2026పై తలపెట్టిన కార్యక్రమాలపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. యోగాంధ్ర 2026 కార్యక్రమంలో భాగంగా జూన్ 7 నుంచి 14 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాజధాని అమరావతిలో 25 వేల మందితో నిర్వహించే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. రాజధాని ప్రాంతంలోని కృష్ణా నదీ వంతెనపై యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. వెస్ట్ బైపాస్ రోడ్ నిర్మాణంలో భాగంగా నదిపై నిర్మించిన బ్రిడ్జిపై కార్యక్రమం ఇంటర్నేషనల్ యోగా డే జూన్ 21న నిర్వహిస్తారు. అలాగే అదే రోజు జిల్లా కేంద్రాల్లో 1000 మందితో నిర్వహించే కార్యక్రమాల్లో మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొంటారు.

మిగతా 3లో

# 111 జీవో ఎత్తివేస్తాం

- రియల్ ఎస్టేట్ ఒక్కటే వచ్చు అని చెప్పిన గుంపు మేస్త్రీ ఆ వ్యాపారాన్ని ఊడగొట్టాడు
- గుంపు మేస్త్రీపై పోరాటానికి ప్రజలంతా సిద్ధం కావాలి
- టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత
- మొయినాబాద్ లో టీఆర్ఎస్ జెండా ఎగురవేసిన కవిత



03



02

## చంచల్‌గూడ జైలుకు బాల్క సుమన్

- 14 రోజుల రిమాండ్.. అరెస్టు సందర్భంగా తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత
- కక్ష సాధింపు చర్య అంటూ భారాస విమర్శ

తెలంగాణ ఉద్యమకారుల్ని

## గౌరవిస్తాం: కమిటీ

జూన్ 4న వారి గుర్తింపు సమావేశం

02



# ‘అదే జరిగితే... ఎన్నికల్లో పోటీ చేయం’



--‘హరీశ్‌రావు ఆ విషయం ఒట్టేసి చెప్పాలి’.. కేసీఆర్ మీద ఒట్టేసి.. బీఆర్ఎస్‌లోనే ఉంటానని హరీశ్‌రావు చెప్పాలి. గతంలోనూ హరీశ్‌రావు.. వైఎస్సార్ దగ్గరికి వెళ్లారు. ఆయన ఎవరెవరితో మాట్లాడుతున్నారో నాకు తెలుసు.. కానీ చెప్పను. ఇటీవల పార్టీ మీటింగ్ వదిలేసి ఆయన దిల్లీకి ఎందుకు వెళ్లారు? భాజపా, బీఆర్ఎస్‌లు కలిసి పోటీ చేస్తాయనడంలో అనుమానమే లేదు. సీబీఎస్ఈలో జవాబుపత్రాలు తారుమారు చేసిన గ్లోబరీనా.. కేటీఆర్ బినామీ సంస్థ.కేంద్రంలోని భాజపా సర్కారు వడ్లు సరిగ్గా కొనుగోలు చేయడం లేదు. రాష్ట్రంలో 32 శాతం ధాన్యం మాత్రమే కొంటోంది. భాజపా నేతల ఇళ్ల ముందు ధాన్యం పోస్తాం. అంతర్రాష్ట్ర జలవివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ చెబుతున్నారు. ప్రాణహిత ప్రాజెక్టుపై మహారాష్ట్ర సీఎంతో చర్చలకు ప్రయత్నిస్తున్నాం. ఆయన ఎందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదు?
2034 వరకు రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటాను. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, నాది విజయవంతమైన కాంబినేషన్. మేం అన్ని ఎన్నికలు గెలిచాం. భవిష్యత్తులోనూ విజయం సాధిస్తాం. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆయనకు మంచి పదవి రావొచ్చు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పుడే తొందర లేదు. ఎన్టీఆర్‌ను కులం, ప్రాంతంతో పోల్చడం బుద్ధిలేనితనం. పొట్టి శ్రీరాములు వర్సిటీకి సురవరం పేరు పెట్టిందే నేను. వివాదాలు, సెంటిమెంట్‌తో రాజకీయాలు చేయాలని అనుకోవడం లేదు’’ అని

# చంచల్‌గూడ జైలుకు బాల్క సుమన్



ఈ కబురు, ఫిల్మ్‌నగర్, నాంపల్లి, హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: సింగరేణి కార్యాలయాలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ నమోదైన కేసులో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, భారాస నేత బాల్క సుమన్‌ను నాంపల్లి పోలీసులు శనివారం హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. ఈ క్రమంలో తెలంగాణ భవన్ వద్ద, నాంపల్లి ఠాణా వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సుమన్‌ను ఆరున్నర గంటలపాటు విచారించిన అనంతరం రాత్రి ఆయనకు కింగ్‌కోఠి జిల్లా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. తర్వాత నాంపల్లి కోర్టు న్యాయమూర్తి చందన ఎదుట హాజరుపరచగా.. 14 రోజుల రిమాండ్ విధించటంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు.
అంతకుముందు పోలీసులు ఎఫ్ఐఆర్ మరచిపోవడంతో న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎఫ్ఐఆర్ లేకుండా రిమాండ్ ఎలా కోరుతారని ప్రశ్నించారు. అనంతరం పోలీసులు అభ్యర్థించడంతో ఎఫ్ఐఆర్ ప్రింట్ తీసి దానికి అటెస్టెడ్ సంతకం పెట్టేందుకు న్యాయమూర్తి అంగీకరించారు. ఉదయం నుంచి ఈ ఘటనకు సంబంధించి నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. సుమన్ అరెస్టును ఖండించిన భారాస ఇది కక్ష సాధింపు చర్య అని విమర్శించింది. అరెస్టు సందర్భంగా పోలీసులు తొలుత సుమన్ తెలంగాణ భవన్‌లో ఉన్నారన్న సమాచారంతో అక్కడికి చేరుకున్నారు. లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా వారితో భారాస శ్రేణులు వాగ్వాదానికి దిగాయి. పోలీసు అధికారులతో భారాస న్యాయవాదులు మాట్లాడారు. వివాదాస్పద వ్యాఖ్యలు చేశారన్న ఫిర్యాదుతో కేసు నమోదైందని.. నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేదని అధికారులు వారికి చెప్పారు. కొంత సేపటి తర్వాత బాల్క సుమన్ బయటకు వచ్చారు. ఆయన మీడియాతో మాట్లాడిన తర్వాత పోలీసులు అరెస్టు చేసి.. నాంపల్లి ఠాణాకు తీసుకెళ్లారు. అక్కడకు ఆయన న్యాయవాదులు, పార్టీ కార్యకర్తలు తరలిరాగా పోలీసులు అడ్డుకున్నారు. భారాసవి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌తోపాటు మరో ముగ్గురు నేతలను, న్యాయవాదులను పోలీసులు లోపలికి అనుమతించారు. ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి కూడా అక్కడకు చేరుకుని సిబ్బందితో కలిసి సుమన్‌ను విచారించారు. సింగరేణి కార్యాలయాలు, రైలు పట్టాలపై వ్యాఖ్యల వెనుక ఆంతర్యమేమిటని.. ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఎందుకు చేయాల్సి వచ్చిందంటూ ప్రశ్నించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. సుమన్ వ్యాఖ్యలపై ఫిర్యాదు చేసిన సింగరేణి కార్యాలయ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ ఆనంద్ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు.

పైశాచికానందం పొందాలని చూస్తున్నారు: బాల్క సుమన్

అరెస్టుకు ముందు బాల్క సుమన్ మీడియాతో మాట్లాడుతూ ‘నన్ను జైలుకు పంపాలని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వివేక్ నిర్ణయించారు. నన్ను జైలులో పెట్టి పైశాచికానందం పొందాలని పాలకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ పాలకులు ఎమర్జెన్సీ రోజులను గుర్తు చేస్తున్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులకు సహకరిస్తా. నేను ఎక్కడికీ పారిపోలేదు. పార్టీ కార్యక్రమంలో ఉన్నా’ అని చెప్పారు.

రాజకీయ కక్ష సాధింపే: భారాస

ఈనాడు, హైదరాబాద్: బాల్క సుమన్‌పై పెట్టిన అక్రమ కేసు ముమ్మాటికీ రాజకీయ కక్ష సాధింపేనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ వేర్వేరు ప్రకటనలో ఆరోపించారు. ‘‘గతంలో ప్రగతి భవన్‌ను బాంబులు పెట్టి పేల్చేయాలంటూ రేవంత్‌రెడ్డి బహిరంగంగా వ్యాఖ్యానిస్తే దాన్ని భావ ప్రకటన స్వేచ్ఛగా సమర్థించుకున్నారు. ఇప్పుడు ప్రజాసమస్యలపై సుమన్ మాట్లాడిన వ్యాఖ్యలు మాత్రం చట్ట వ్యతిరేకమా?’’అని ఆయన ప్రశ్నించారు.

# ముష్కిన్ చెరువు కబ్జాలపై హైడ్రా కొరడా



ఈ కబురు, హైదరాబాద్, మణికొండ, న్యూస్‌టుడే: చెరువుల సంరక్షణే లక్ష్యంగా రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ నార్సింగి గ్రామాల పరిధిలోని ముష్కిన్ చెరువు ఆక్రమణలపై హైడ్రా శనివారం ఉక్కుపాదం మోపింది. చెరువులో నిర్మించిన పదుల కొద్దీ షెడ్లను హైడ్రా బుల్డోజర్లు నేలమట్టం చేశాయి. నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి చెరువు హద్దులను నిర్ధారించామని, హద్దులోపల ఉన్న నిర్మాణాలన్నింటినీ తొలగించి ఆక్రమణదారుల చెరలోని 35 ఎకరాల 10 గుంటల భూమిని సంరక్షించినట్లు హైడ్రా కమిషనర్ ఏవీరంగనాథ్ తెలిపారు. ఇక్కడ రెవెన్యూ రికార్డుల ప్రకారం చెరువు విస్తీర్ణం 59.11 ఎకరాలు.. కానీ హెచ్ఎండీఏ లెక్కల ప్రకారం 52.20 ఎకరాల భూమి ఉండగా.. హెచ్ఎండీఏ సర్వే నివేదికనే హైడ్రా పరిగణనలోకి తీసుకుంది. ఈ మేరకు 52.20 ఎకరాల చెరువుకు, పక్కనున్న మరికొంత భూమికి కంచె ఏర్పాటు చేసింది. బహిరంగ మార్కెట్లో భూమి విలువ రూ.5,500 కోట్లు ఉంటుందని కమిషనర్ అంచనా. ప్రజావాణి ఫిర్యాదుతో.. ముష్కిన్ చెరువు కబ్జాపై స్థానికులు కొంతకాలం కిందట హైడ్రాకు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ‘కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో చెరువును అభివృద్ధి చేస్తున్నామనే పేరుతో.. ఓ స్థిరాస్తి సంస్థ చెరువు మధ్యలో కట్ట నిర్మించింది. ఆక్రమిత భూమిలో చెత్తాచెదారాన్ని వేయడంతో చెరువు కాలుష్యకాసారంలా మారింది’ అని ఫిర్యాదుచేశారు. దీనిపై హైడ్రా కమిషనర్ విచారణ చేపట్టారు. ‘మట్టితో నింపిన చెరువులో స్థిరాస్తి సంస్థ 4050 షెడ్లు నిర్మించింది. వాటిలో పేద కుటుంబాలను ఉంచింది. వారిని ఖాళీ చేయాలంటూ పలుమార్లు విజ్ఞప్తిచేశాం. నోటీసులకూ స్పందించలేదు. రెండ్రోజుల ముందు చివరి హెచ్చరిక చేయడంతో.. ఒక్కొక్కరుగా ఇళ్లు ఖాళీచేసి వెళ్లారు. కొందరు శనివారం ఉదయం వెళ్లారు. అనంతరం షెడ్లను కూల్చాం’ అని హైడ్రా ప్రకటించింది.

# సీఎల్పీ నేతగా డీకేఎస్ ఏకగ్రీవం



ఈ కబురు, బెంగళూరు: కర్ణాటక నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. కాంగ్రెస్ శాసనసభాపక్ష (సీఎల్పీ) నేతగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ సజావుగా సాగింది. బెంగళూరు విధానసౌధలో శనివారం సాయంత్రం 4 గంటలకు సీఎల్పీ సమావేశం జరిగింది.
ఈ భేటీలో స్పీకర్ యూటీ ఖాదర్ సహా నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వేర్వేరు కారణాలతో హాజరుకాలేకపోయారు. మిగిలిన ఎమ్మెల్యేలందరూ పాల్గొన్నారు. అనుకున్న సమయానికే డీకే శివకుమార్ విధానసౌధకు చేరుకున్నారు. విధానసౌధ గడపకు నమస్కరించి లోపలికి వెళ్లారు. సీఎల్పీ నాయకుడిగా డీకే శివకుమార్ పేరును ఆపద్ధర్మ సీఎం సిద్ధరామయ్య ప్రతిపాదించారు. ‘‘మన శాసనసభాపక్ష నాయకుడు డీకే శివకుమార్’’అంటూ ఏకవాక్య తీర్మానాన్ని ప్రతిపాదించగా, కాంగ్రెస్ సీనియర్ నేత, హోంమంత్రి పరమేశ్వర ఆమోదించారు.
తర్వాత ఎమ్మెల్యేలందరూ చేతులెత్తి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అనంతరం సీఎల్పీ నేతగా శివకుమార్ ఎన్నికైనట్లు కేసీ వేణుగోపాల్ ప్రకటించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ పరిశీలకులుగా కేసీ వేణుగోపాల్, రణదీప్ సింగ్ సూర్జేవాలా పాల్గొన్నారు. అయితే, ఈ భేటీ మధ్యలో 10 నిమిషాలపాటు విరామం తీసుకోవడం విశేషం. సిద్ధరామయ్య, కేసీ వేణుగోపాల్, సూర్జేవాలా ప్రత్యేకంగా మరో గదిలో కొద్దిసేపు సమావేశమైనట్లు తెలిసింది. సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా ఇన్నాళ్లూ అందించిన సేవలను కొనియాడుతూ సీఎల్పీ భేటీలో డీకే శివకుమార్ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, ఏకగ్రీవంగా ఆమోదం పొందింది.

గవర్నర్‌తో భేటీ

సీఎల్పీ సమావేశం కంటే ముందు డీకే శివకుమార్ లోక్‌భవన్‌కు వెళ్లడం ఆశ్చర్యానికి గురిచేసింది. లోక్‌భవన్‌లో గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్‌ను డీకే శివకుమార్, ఆయన సోదరుడు డీకే సురేశ్ కలిసి చర్చించారు. ప్రభుత్వ ఏర్పాటు, మంత్రివర్గం కూర్పుపై గవర్నర్‌కు సమాచారం అందించారు. గవర్నర్‌తో భేటీ అనంతరం ప్రమాణ స్వీకారాన్ని జూన్ 3న సాయంత్రం 4.05 గంటలకు ఖరారు చేసుకున్నారు. అదేరోజు మరో 14 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా, సీఎల్పీ నేత ఎన్నిక పూర్తయిన తర్వాత డీకే శివకుమార్, సిద్ధరామయ్య, సీనియర్ నేతలు కలిసి లోక్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యారు. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్లు గవర్నర్‌కు తెలియజేశారు. అసెంబ్లీలో తమకు సంపూర్ణ మెజార్టీ ఉందని తెలిపారు. ఈ మేరకు లేఖ అందించారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ డీకే శివకుమార్‌ను గవర్నర్ ఆహ్వానించారు. సీఎల్పీ భేటీలో డీకే శివకుమార్ ఎమ్మెల్యేల వద్దకు వెళ్లి కరచాలనం చేస్తూ పలకరించారు. జూన్ 3న సాయంత్రం 4.05 గంటలకు లోక్‌భవన్‌లో ఆయన కర్ణాటక నూతన సీఎంగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. పెట్రోల్, డీజిల్ కొరత కొనసాగుతుండడంతోపాటు బెంగళూరులో ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకొని నిరాడంబరంగా ప్రమాణ స్వీకారం చేయాలని డీకే శివకుమార్ నిర్ణయించారు.

అంకితభావంతో సేవలందిస్తాం: డీకేఎస్

కర్ణాటక ప్రజలకు అంకితభావం, నిజాయితీతో సేవ చేయడానికి తాను, కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నట్లు కాబోయే సీఎం డీకే శివకుమార్ చెప్పారు. ఈ మేరకు ‘ఎక్స్’లో పోస్టుచేశారు. తనను సీఎల్పీ నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలకు చిత్తశుద్ధితో సేవలందించడమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు.

సమన్వయ సమితికి నో

రాష్ట్రంలో ప్రభుత్వం, పార్టీ మధ్య సమన్వయానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సిద్ధరామయ్య సూచించగా, కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలు తిరస్కరించారు. పార్టీలో చాలా మంది సీనియర్లు ఉన్నారని, ప్రభుత్వంతో సమన్వయం కోసం కొత్తగా కమిటీ ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని వారు నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

# భారీ ఉగ్రకుట్ర భగ్నం

ఈ కబురు, న్యూ డిల్లి మే 30 :
దిల్లీ పోలీసులు శనివారం భారీ ఉగ్రకుట్రను భగ్నం చేశారు. అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం నెట్‌వర్క్, పాక్ గూఢచార సంస్థ ఐఎస్ఐతో సంబంధమున్న 9 మందిని అరెస్టు చేశారు. ఆ ముష్కరుల నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలు, హ్యాండ్ గ్రెనేట్లు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. వీరు దేశ రాజధానిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, రక్షణ స్థావరాలతో సహా ప్రముఖ మతపరమైన ప్రదేశాలపై ఉగ్రదాడులు చేయడానికి కుట్ర పన్నినట్లు గుర్తించారు.

--దేశరాజధానిలో ఉగ్రదాడులకు ప్లాన్

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, దేశ రాజధాని దిల్లీలో ఉగ్రదాడులు చేయాలనే లక్ష్యంలో ఐఎస్ఐ ఇదంతా చేసింది. ఈ ఉగ్రవాదుల ముఠా (మాడ్యూల్)ను చాలా కాలంగా అత్యంత పకడ్బందీగా పెంచి పోషించింది. కాగా ఈ నెట్ వర్క్‌లో భాగమైన ముష్కరుల్లో నేపాల్‌కు చెందిన వారు కూడా ఉన్నట్లు సమాచారం. ప్రాథమిక దర్యాప్తులో అరెస్టు అయిన ఉగ్రవాదులకు పాకిస్థాన్ మద్దతున్న హ్యాండర్లతో, అలాగే ముంబయి అండర్‌వరల్డ్ డాన్‌గా పేరొందిన దావూద్ ఇబ్రహీంతో సంబంధాలు ఉన్నట్లు తేలింది. దిల్లీలోని అత్యంత కీలకమైన భద్రతా స్థావరాలు, రక్షణ సిబ్బంది, ప్రముఖ ఆధ్యాత్మిక ప్రదేశాలను లక్ష్యంగా చేసుకొని దాడి చేయాలని వీరికి నిర్దేశించినట్లు తెలిసింది. అయితే నిఘా వర్గాలు ఇచ్చిన సమాచారంతో దిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ పకడ్బందీగా ఆపరేషన్ నిర్వహించి ఉగ్రవాదుల మాడ్యూల్ నుంచి అత్యాధునిక ఆయుధాలు, పేలుడు పదార్థాలు, తుపాకులు, హ్యాండ్ గ్రెనేడ్లను స్వాధీనం చేసుకుంది. దేశ రాజధానికి ఉన్న తక్షణ ముప్పును విజయవంతంగా నివారించగలిగింది.




# ధాన్యం కొనుగోళ్లలో విఫలమై కేంద్రంపై విమర్శలా?



ఈ కబురు, హైదరాబాద్: ధాన్యం కొనుగోళ్లలో నాటి భారాస, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. ధాన్యం సేకరణ విషయంలో కేంద్రానికి వ్యతిరేకంగా ధర్నా చేసేందుకు రావాలంటూ ఇటీవల ఓ భారాస నేత కాంగ్రెస్ మంత్రిని కోరడాన్ని ఆయన తప్పుపట్టారు. అలా ధర్నాలు చేయాల్సి వస్తే కేసీఆర్ ఫాంహౌస్ వద్ద, రేవంత్‌రెడ్డి ఇంటి ముందు చేపట్టాలని సూచించారు. కేంద్రంపై భారాస, కాంగ్రెస్‌లు విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. శనివారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ‘‘భారాస గతంలో పదేళ్లు పాలించి రైతులను మోసం చేసింది. మార్పు పేరుతో అబద్ధపు హామీలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. భాజపా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ‘రైతుగోస భాజపా భరోసా’ యాత్ర చేపట్టేవరకు కూడా కాంగ్రెస్ మంత్రులు కార్యాలయాలకే పరిమితమయ్యారు. భాజపా యాత్ర తర్వాతే ప్రభుత్వంలో చలనం వచ్చింది. ఈ ఏడాది దాదాపు 53 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కేంద్రం అంగీకరించింది. ఇది కూడా సరిపోకపోతే వాటా పెంచాలని కేంద్రాన్ని రాష్ట్రం కోరాలి. అందుకు నేను కూడా సహకరిస్తా. కానీ రాష్ట్రప్రభుత్వం ఎందుకు పూర్తిస్థాయిలో కొనుగోళ్లు చేపట్టలేకపోయిందో జవాబివ్వాలి. అన్నదాతల అవసరాల కంటే కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్లు, కాంట్రాక్టులు, రియల్ ఎస్టేట్ వ్యాపారం, భూవ్యవహారాలపైనే ఎక్కువ దృష్టి పెడుతోంది. రాష్ట్రంలో మాత్రమే ధాన్యం కొనుగోళ్లలో సమస్య తలెత్తుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా అధికారుల సమన్వయంతో అక్కడి ప్రభుత్వం సవ్యంగా చేపడుతోంది’’ అని కిషన్‌రెడ్డి తెలిపారు.

సన్నధాన్యం కుంభకోణం

‘‘రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం సేకరణపై దృష్టి పెడుతోంది. దొడ్డుబియ్యం పండిస్తున్న రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. మేలిరకం సన్నధాన్యం ఇతర రాష్ట్రాలకు అధిక ధరలకు విక్రయించే కుంభకోణం జరుగుతోంది. రాష్ట్రంలో మేలిరకం సన్నధాన్యం పండుతాయి. వాటిని ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు విక్రయిస్తోంది. ఆయా రాష్ట్రాల్లో నాసిరకం సన్నధాన్యం కొనుగోలు చేసి మన ప్రజాపంపిణీలో సరఫరా చేస్తోంది. భారాస హయాం నుంచి ప్రారంభమైన ఈ కుంభకోణం ఇప్పటికీ కొనసాగుతోంది. మోదీ ప్రభుత్వం రాష్ట్రంలో ధాన్యం సేకరణకు సుమారు రూ.26,000 కోట్లు ఖర్చు చేస్తోంది. గత యూపీఏ సర్కారు కన్నా ఇది చాలా ఎక్కువ. ప్రజాపంపిణీలో మొత్తం వ్యయంలో 72.67 శాతం కేంద్ర ప్రభుత్వం భరిస్తోంది. అయినప్పటికీ పంపిణీ కేంద్రాల్లో ప్రధాని మోదీ ఫొటో ఉండటం లేదు. రబీ సీజన్‌లో రైతులకు బోనస్ ఎందుకు ఇవ్వలేదో రాష్ట్రప్రభుత్వం సమాధానం చెప్పాలి. డీజిల్ కొరత ఉందనే ప్రచారం కూడా వాస్తవాలకు విరుద్ధం’’ అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్, భాజపా నేతలు గువ్వల బాలరాజు, ప్రకాశ్‌రెడ్డి, ఎన్వీసుభాష్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల్ని గౌరవిస్తాం: కమిటీ



ఈ కబురు, హైదరాబాద్: అన్ని రాజకీయ పార్టీలతో జూన్ 4న అఖిలపక్ష సమావేశం నిర్వహించి తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం సలహాలు, సూచనలు స్వీకరించాలని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ నిర్ణయించింది. సచివాలయంలో శనివారం ఛైర్మన్ కె.కేశవరావు అధ్యక్షతన ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ మొదటిసారి సమావేశమైంది. సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ కోదండరాం, మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్, ఉద్యమకారుడు మోతే శోభన్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఉద్యమకారుల సమాచార సేకరణ, విధివిధానాలపై అధికారులతో కమిటీ సభ్యులు చర్చించారు. అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమం తొలి, మలి దశల్లో క్షేత్రస్థాయిలో పాల్గొన్నవారి వివరాలను పారదర్శకంగా సేకరించి అర్హుల జాబితా తయారీకి కార్యాచరణ రూపొందించాలని కేశవరావు అధికారులను ఆదేశించారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. జైలు శిక్షలు పడ్డవారు, కేసులు నమోదైనవారు, ఉద్యమంలో పాల్గొన్న మేధావులు, కళాకారులు, రచయితలు, ఉద్యోగులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, విద్యార్థులు, ఆర్టీసీ, సింగరేణి కార్మికులను గుర్తించి సముచితంగా గౌరవించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని వివరించారు. లోకేశ్ కుమార్, సిక్తా పట్నాయక్, శిఖా గోయల్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్‌ను కలిసిన కొండా రవిగౌడ్

## నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంపై చర్చ

ఈకబురు, శేరిలింగంపల్లి : అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జాతీయ నాయకురాలు, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌ను శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన కొండా రవిగౌడ్ గాంధీభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, పార్టీ సంస్థాగత బలోపేతంపై రవిగౌడ్ కు మీనాక్షి నటరాజన్ పలు సూచనలు చేశారు. దీనితో పాటు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ విస్తరణకు సంబంధించిన పలు అంశాలను రవిగౌడ్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చేపడుతున్న పోరాటాలను కొండా రవిగౌడ్ ఆమెకు వివరించారు. పార్టీ అధిష్ఠానం నిర్దేశించిన లక్ష్యాల సాధనకు క్షేత్రస్థాయిలో మరింత సమన్వయంతో పనిచేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేసారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సమావేశంలో నటరాజన్ సూచించారు. అనంతరం కొండా రవి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్ట పటిష్టతకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. గత కొన్ని దశాబ్దాలుగా నికార్సైన కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లవేళలా ముందుంటున్నానని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలను కలుపుకొని పోతూ పార్టీ ఆదేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేస్తానని అన్నారు.



మీనాక్షి నటరాజన్ తో సమావేశమైన కొండా రవి గౌడ్

# యోగాంధ్ర @ 2026



యోగాంధ్ర కార్యక్రమాన్ని అన్ని ప్రాంతాల్లో, అన్ని స్థాయిల్లో, అన్ని విభాగాల్లో నిర్వహించాలని సీఎం సూచించారు. మొత్తంగా కలిపి కోటి మంది భాగస్వాములు అయ్యేలా కార్యాచరణ సిద్దం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న 1.50 లక్షల మంది ట్రైనర్లకు అదనంగా మరో లక్ష మందిని ట్రైనర్లుగా చేసేందుకు అవసరమైన శిక్షణ ఇస్తారు. ఒక జిల్లా ఒక థీమ్ తో 14 రోజుల యోగాంధ్ర నిర్వహిస్తారు. జిల్లాల్లో యోగాంధ్ర నిర్వహణకు జిల్లాకు రూ.25 లక్షల చొప్పున నిధులు కేటాయించారు.

**అన్ని శాఖల సమన్వయం... కోటి మంది భాగస్వామ్యం**

ఆరోగ్య, మానవవనరులు, మునిసిపల్, పంచాయతీ రాజ్, దేవాదాయ, ఐటీ శాఖల సమన్వయంతో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రతి జిల్లాలోని రెండు ప్రముఖ టూరిస్టు ప్రాంతాల్లో అంటే 56 టూరిస్టు కేంద్రాల్లో ప్రత్యేక సెషన్స్ నిర్వహిస్తారు. ఒక రోజు రెండు జిల్లాల చొప్పున 500 మందితో టూరిస్టు ప్రాంతాల్లో యోగా నిర్వహిస్తారు. అలాగే 14 రోజుల పాటు పార్కులు, విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, స్వర్ణ వార్డు, స్వర్ణ గ్రామం కార్యాలయాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తారు. యోగాంధ్ర ఈవెంట్స్ కు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి వరకు అవార్డులు చేస్తారు.

**యోగాపై మంతెన సత్యనారాయణ రాజు ప్రత్యేక వీడియోలు**

రాష్ట్ర ప్రభుత్వ యోగా, నాచురోపతి విభాగ సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు యోగాంధ్ర నిర్వహణకు సంబంధించి రూపొందించిన పోస్టర్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. యోగాపై అవగాహనకు, శిక్షణకు తాను చేపట్టిన కార్యక్రమాలను సత్యనారాయణ రాజు సీఎంకు వివరించారు. 90 ఆసనాల వీడియోలు, 21 ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ఆసనాలు వీడియోలు, రోజు వారీ సాధన కోసం యోగాసనాలు, ప్రాణాయామంపై 7 వీడియోలు, యోగా సందేహాలు ప్రశ్నలుసమాధానాలపై చేసిన వీడియోలను పబ్లిక్ డొమైనులో పెట్టనున్నట్లు తెలిపారు. మీడియా, సోషల్ మీడియా, వివిధ డిజిటల్ ఫ్లాట్ ఫామ్స్ ద్వారా వీటిని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. 8142404888 నెంబర్ కు హాయ్ అని మెసేజ్ పంపడం, క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ఈ వీడియోలను డౌన్ లోడ్ చేసుకోవచ్చని సత్యనారాయణ రాజు వివరించారు. సమీక్షలో మంత్రులు నారాయణ, సత్యకుమార్, ఆనం రామనారాయణ రెడ్డి, కందుల దుర్గేష్ తో పాటు సీఎస్ సాయి ప్రసాద్, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, కమిషనర్ వీర పాండియన్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 111 జీవో ఎత్తివేస్తాం

మీ స్పందన,హైదరాబాద్:

తమ పార్టీ అధికారంలోకి రాగానే 111 జీవో ఎత్తివేస్తామని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత చెప్పారు. ఈ జీవో కారణంగా బాధపడుతున్న వారందరికీ ఉపశమనం కలిగిస్తామన్నారు. టీఆర్ఎస్ జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా శనివారం మొయినాబాద్ లో ఏర్పాటు చేసిన జెండా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మొయినాబాద్ లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించిన... అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ లక్ష్యాల కోసం తెలంగాణ సాధించుకున్నామో ఆ లక్ష్యాలను గత 12 ఏళ్లలో సాధించుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ హక్కులను పరిరక్షించుకునేందుకే టీఆర్ఎస్ ఏర్పాటు చేశామన్నారు.

**టిఆర్ఎస్అధికారంలోకి వచ్చాక111 జీవో ఎత్తివేస్తాం**

111 జీవో పరిధిలోని బాధితులందరికీ టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత గుడ్ న్యూస్ చెప్పారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే ఈ జీవో ను ఎత్తివేస్తామన్నారు. ఇతర పార్టీల మాదిరిగా తాము మోసం చేయమని స్పష్టం చేశారు. గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ లు ఇక్కడి ప్రజలకు 111 జీవో ఎత్తేస్తామంటూ మాట ఇచ్చి అధికారంలోకి వచ్చాక మోసం చేశాయని విమర్శించారు. 111 జీవో పరిధిలో ఉన్న 120 గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. చుట్టు పక్కల భూములు ఎకరాకు వంద కోట్లకు పైగా ధర పలుకుతుంటే 111 జీవో పరిధిలోని ప్రజలు మాత్రం తమ భూములను ఎక్కువ రేటుకు అమ్ముకోలేని పరిస్థితి ఉందన్నారు. పిల్లల పెళ్లిళ్ల కోసం ఒక పావు ఎకరం భూమి అమ్మితే సమస్యలు తీరుతాయని భావించినప్పటికీ ఈ జీవో అడ్డంకిగా ఉందన్నారు. గుంపు మేస్త్రీ తనకు రియల్ ఎస్టేట్ వ్యాపారం ఒక్కటే తెలుసని చెప్పి అధికారంలోకి వచ్చాక ఆ వ్యాపారాన్ని ఊడగొట్టారని మండిపడ్డారు. చేవెళ్ల, మొయినాబాద్ లో ఎక్కువగా రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉంటారని వారికి మేలు చేసేలా ఈ ప్రభుత్వం ఏమీ చేయటం లేదని మండిపడ్డారు. అందుకే గుంపుమేస్త్రీ పై పోరాటానికి ఈ ప్రాంత ప్రజలంతా ముందుకు రావాలని కోరారు.

**హక్కుల పరిరక్షణకే కొత్త పార్టీ**

తెలంగాణ వచ్చాక అన్ని సమస్యలు తీరుతాయని భావిస్తే అలా జరగలేదని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఏ లక్ష్యాల కోసం రాష్ట్రం సాధించుకున్నామో ఆ లక్ష్యాలతో పాటు తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసమే తాము కొత్త రాజకీయ శక్తిగా పుట్టుకొచ్చామన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఆడబిడ్డల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఆడబిడ్డగా, మీ సోదరిగా మీకు ఏం కావాలో నాకు తెలుసు. తప్పకుండా మన పార్టీ ద్వారా మహిళలకు మంచి జరుగుతుందని హామీ ఇస్తున్నా అన్నారు. అదే విధంగా యువత కోసం ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. సృజనాత్మక ఆలోచన కలిగిన యువత వ్యాపారం చేసేలా ప్రోత్సహించేందుకు వారికి ఎలాంటి గ్యారంటీ లేకుండా 2 లక్షల నుంచి 20 కోట్ల వరకు రుణాలు మంజూరు చేస్తామన్నారు. చేవెళ్ల, మొయినాబాద్ నుంచి మైనార్టీలు పెద్ద ఎత్తున చేరటంతో ఈ ప్రాంతంలో పార్టీ మరింత బలపడిందని చెప్పారు. ఇక్కడి గంగా జమున తెహజీబ్ ను చెడగొట్టే ప్రయత్నం చేస్తున్న వాళ్లకు బుద్ధి చెప్పాల్సిన అవసరముందని కవిత అన్నారు.

**చిలుకూరు బాలాజీ స్వామి వారి దర్శనం**

అంతకుముందు కవిత చిలుకూరు బాలాజీ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజాలు చేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన తమ పార్టీకి స్వామి వారి ఆశీస్సుల కోసం వచ్చామని చెప్పారు. బాలాజీ ఆశీస్సులతో తెలంగాణ ప్రజల కోసం పోరాటం చేస్తామన్నారు. రాష్ట్రంలో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న రైతులకు మంచి చేసే బుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇవ్వాలని



స్వామి వారిని కోరుకున్నానని కవిత చెప్పారు. జెండా పండుగ కార్యక్రమం అనంతరం మొయినాబాద్ మండలం సొరంగల్ లో టీఆర్ఎస్ నాయకుడు సంతోష్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న బస్ షెల్టర్ కు శంకుస్థాపన చేశారు.

# కాంగ్రెస్ హామీలు గాల్లో.. కాంట్రాక్టులు కార్పొరేట్ల చేతుల్లో

తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాంట్రాక్టర్ల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న జీవో 17ను వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేలాది మంది పేదలను కాంట్రాక్టర్లుగా తీర్చిదిద్దామని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో బడుగు వర్గాల కాంట్రాక్టర్లకు ఒక్క అవకాశం కూడా దక్కడం లేదని విమర్శించారు.

ప్రభుత్వ కాంట్రాక్టులు కొందరు బంధువులు, అధికార పార్టీకి దగ్గరగా ఉన్న వ్యక్తులు, బీజేపీ ఎంపీలకే పరిమితమయ్యాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గానికి చెందిన కొడంగల్‌నారాయణపేట ఎత్తిపోతల పథకంలోని రూ.4 వేల కోట్ల పనులు తన అనుచరులకే కట్టబెట్టారని ఆరోపించారు. అలాగే బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌కు రూ.1,300 కోట్ల రోడ్ల కాంట్రాక్టులు ఇచ్చారని, యంగ్ ఇండియా పాఠశాలల నిర్మాణ పనులను మరో బీజేపీ ఎంపీకి చెందిన సంస్థకు అప్పగించారని పేర్కొన్నారు.ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో పాల్గొన్న కేటీఆర్, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గుర్తుచేశారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించి, అధికారంలోకి వచ్చాక ఆ హామీలను విస్మరించిందని విమర్శించారు.

రూపాయి విలువైన టెండర్‌లో 72 పైసలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు దక్కాలని చెప్పిన కాంగ్రెస్, ఇప్పుడు ఆ వర్గాలకు అవకాశాలే లేకుండా చేసిందని మండిపడ్డారు. గురుకుల పాఠశాలలకు స్థానికంగా సరఫరా చేసే కూరగాయలు, పాలు, చికెన్, బ్రెడ్ వంటి చిన్న టెండర్లను కూడా కార్పొరేట్ సంస్థలకు అప్పగించేలా జీవో 17ను తీసుకొచ్చారని ఆరోపించారు.

జీవో 17ను రద్దు చేసే వరకు, బడుగు బలహీన వర్గాల కాంట్రాక్టర్లకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటివరకు కేటాయించిన కాంట్రాక్టుల వివరాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



**రేవంత్ రెన్యువల్ సీఎం**

రేవంత్‌రెడ్డి పేమెంట్ కోటాలో గద్దెనెకారని, ఆయన రెగ్యులర్ సీఎం కాదని, రెన్యువల్ సీఎం అని కేటీఆర్ చురకలంటించారు. ఢిల్లీ కాంగ్రెస్‌కు నెలనెలా కప్పం కట్టకపోతే సీఎం పదవి ఊస్ట్ అవుతుందని ఎద్దేవాచేశారు. ఢిల్లీకి బ్యాగులు మోసుకుంటూ పోయినన్ని రోజులే ఆయన సీఎం పదవి ఉంటుందని దెప్పిపొడిచారు. తెలంగాణ ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నా కాంగ్రెస్ హై కమాండ్ మౌనంగా ఉండటానికి ఇదే కారణమని విమర్శించారు. వారికి కప్పం కోసం రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే మనకు రేవంత్ రెడ్డిని అంటగట్టారని మండిపడ్డారు. అవసరమైతే ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా చేసైనా ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుదామని పిలుపునిచ్చారు.

రేవంత్‌ను ఇచ్చిన హామీలపై ఎవరైనా ప్రశ్నలడిగితే బైరాగి, బఫూన్ మాటలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. 'మీ కండ్లు పీకి గోటీలాడుతా.. పేగులు మెడలో వేసుకుంటా' అంటూ దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. 'కేసీఆర్ పేరు చెప్పుకొని కేటీఆర్ వచ్చారని అంటున్నాడు. ఔను నా తండ్రి పేరు బరాబర్ చెప్పుకొంటా.. తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్' అని గర్వంగా చెప్పుకొన్నారు. 'రేవంత్‌రెడ్డీ.. నీ మనుమడు నీ పేరు చెప్పుకోవాలంటే ఒక్కటైనా మంచి పని చెయ్యి' అని హితవుపలికారు. 'నువ్వుచేసే దిక్కుమాలిన పనులన్నీ బంద్‌జెయ్ లేకపోతే నీ మనుమడు కూడా నీ పేరు చెప్పుకోడు' అని చురకలంటించారు.

**తెచ్చిన అప్పుతో ఏంచేసినవ్?**

రెండున్నరేండ్లలో రూ.4లక్షల కోట్ల అప్పు తెచ్చిన రేవంత్‌రెడ్డి, వాటితో ఒక్క పనైనా చేశారా? అని కేటీఆర్ ప్రశ్నించారు. 'సంపద సృష్టించాలి.. పెంచాలి.. పేదలకు పంచాలి అనే దృక్పథంతో కేసీఆర్ ప్రభుత్వంలో అధికారులు, మేము పనిచేసినం. నాడు చిన్న కాంట్రాక్టర్లను ఆదుకొని గౌరవంగా నిలబెట్టినం. కేసీఆర్ అప్పులు చేశారని రేవంత్‌రెడ్డి చేతగాని మాటలు మాట్లాడుతూ కాలం వెల్లదీస్తున్నరు. కేసీఆర్ వెయ్యికి పైగా గురుకులాలు కట్టించి, 6.50 లక్షల మంది విద్యార్థులకు ఒకొొకరిపై రూ.1.20 లక్షల నుంచి రూ.1.25 లక్షల వరకు ఖర్చు చేసి కార్పొరేట్ స్థాయి ఉచిత విద్య, బూట్లు, దుస్తులు, నాణ్యమైన భోజనం అందించిండ్రు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిండ్రు. జిల్లాకో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ తెచ్చిండ్రు. 24 గంటల కరెంట్ ఇచ్చిండ్రు.

కేసీఆర్ కిట్, 15 లక్షల మంది ఆడబిడ్డలకు మేనమామ కట్నంగా కల్యాణలక్ష్మి కింద ఆర్థిక సాయం అందించిండ్రు. రైతులకు రూ.73 వేల కోట్ల రైతుబంధు సాయాన్ని నేరుగా వారి ఖాతాల్లో వేసిండ్రు. రూ.200 పింఛన్‌ను రూ.2 వేలు చేసిండ్రు. నగరంలో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించిండ్రు' అని గుర్తుచేశారు. 'ముఖం బాగాలేక అద్దం పగులగొట్టుకున్న చందంగా..రేవంత్‌రెడ్డికి చేతగాక కేసీఆర్ అప్పులు చేశారని అవాకులు చవాకులు పేలుతున్నారు' అని ఆగ్రహం వ్యక్తంచేశారు. కొత్త పథకాలు తీసుకురావడమేమో గానీ రేవంత్ ప్రభుత్వం ఉన్న పథకాలను కూడా తీసేసిందని విమర్శించారు. 'కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానని రేవంత్‌రెడ్డి కొత్త రాగం అందుకున్నడు. కానీ మెడలో పుస్తెలతాడు ఎత్తుకపోకపోతే చాలని మహిళలు అంటున్నరు' అని దెప్పిపొడిచారు.

# సైనిక దళాల ఏకీకరణ అత్యవసరం!



ఈ కబురు, న్యూఢిల్లీ: త్రివిధ దళాలు, కోస్ట్ గార్డ్ సామర్థ్యాలను మిళితం చేసి ఒక ప్రత్యేక నావల్ థియేటర్ కమాండ్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారత నావికాదళం అధిపతి అడ్మిరల్ దినేశ్ కె.త్రిపాఠి చెప్పారు. సముద్ర భద్రత (మారి టైమ్ సెక్యూరిటీ) అనేది ఇంధన భద్రత, జాతీయ భద్రతతో నేరుగా ముడిపడి ఉందని పేర్కొన్నారు. పశ్చిమాసియా సంఘర్షణను ఉదహరించారు.

భారతదేశ సముద్ర భద్రత, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి నావల్ థియేటర్ కమాండ్‌ను ఏర్పాటు చేయా లని ప్రతిపాదించారు. ఆయన శనివారం ఓ వార్తా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. నావల్ కమాండ్ థియేటరైజేషన్ అనేది కేవలం సంస్థాగత పునర్నిర్మాణంపై మాత్రమే కాకుండా, కార్యాచరణ సామర్థ్యం, జాతీయ సైనిక సామర్థ్యం పెంపుదల ద్వారా జరగాలని తెలిపారు. వేర్వేరు సైనిక దళాల ఏకీకరణను ఒక భావనగా కాకుండా పోరాట అవసరంగా పరిగణించాలని సూచించారు.

ఏదైనా కొత్త ఉమ్మడి నిర్మాణం అనేది విస్తృత జాతీయ లక్ష్యాలు సాధిస్తూనే సముద్ర భద్రతకు చాలా ప్రాధాన్యత ఇవ్వాలని తేల్చిచెప్పారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న అస్థిరత, రష్యా-ఉక్రెయిన్ సంఘర్షణను ప్రస్తావించారు. సంఘర్షణకు దూరంగా ఉండటం అంటే దాని పరిణామాలకు దూరంగా ఉన్నట్లు కాదని పేర్కొన్నారు.

మన సముద్ర తీరాలు, సరిహద్దులు భద్రంగా ఉంటేనే ఆర్థిక భద్రత, జాతీయ భద్రత సాధ్యమవుతుందని, ఇది చాలా ముఖ్యమైన పాఠమని స్పష్టంచేశారు. నౌకా మార్గాలు, ఇంధన సరఫరాలు, సముద్ర సరుకు రవాణా చైన్లకు కలిగే అంతరాయాలు తక్షణ వ్యూహాత్మక, ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీస్తాయని అన్నారు. బీమా ఖర్చులు పెరిగిపోతాయని, నౌకా రవాణాకు నష్టం వాటిల్లుతుందని చెప్పారు.

యుద్ధాల్లో విభజన తొలగిపోయింది

నేడు మొత్తం యుద్ధ స్వరూపమే ఒక తీవ్రమైన పరివర్తనకు లోనవుతోందని అడ్మిరల్ దినేశ్ కె.త్రిపాఠి తెలిపారు. నేటి సముద్ర యుద్ధ క్షేత్రం సముద్రగర్భం నుండి అంతరిక్షం వరకు నిరాటంకంగా విస్తరించిందని అన్నారు. అదే సమయంలో సైబర్, విద్యుదయస్కాంత, సమాచార రంగాలు కూడా అంతే కీలకమైనవిగా మారాయని స్పష్టంచేశారు. ఆధునిక యుద్ధాన్ని దాని వేగం, స్థాయి ద్వారా ఎక్కువగా నిర్వచించే పరిస్థితి వచ్చిందన్నారు.

భవిష్యత్ నౌకాదళం అత్యాధునిక సిబ్బందితో కూడిన ప్లాట్‌ఫామ్‌లతో పాటు తక్కువ ఖర్చుతో అధిక ప్రభావం చూపే మానవరహిత పరిష్కారాలపై దృష్టి పెట్టిందని గుర్తుచేశారు. పరస్పరం అనుసంధానమై, రోజురోజుకూ వివాదాస్పదంగా మారుతున్న సముద్ర భౌగోళిక పరిస్థితుల్లో భారత నౌకాదళం అపూర్వమైన కార్యాచరణ వేగాన్ని కొనసాగించిందని పేర్కొన్నారు.

2025లో దాదాపు 11,000 నౌకా దినాలు, 50,000 గంటలకు పైగా విమానయాన సమయాన్ని నమోదు చేసిందని చెప్పారు. గత ఏడాది నావికాదళం సాధించిన విజయాల్లో ఆపరేషన్ సింధూర్ చాలా ప్రధానమైనదని వివరించారు. ఇది మన సంపూర్ణ పోరాట సంసిద్ధత, కార్యాచరణ పరిధి, సైనిక సామర్థ్యాన్ని ప్రదర్శించిందని స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్ సందర్భంగా ప్రదర్శించిన త్రివిధ దళాల సమన్వయం కూడా అంతే ముఖ్యమైనదని వ్యాఖ్యానించారు. ఇది ఉమ్మడి కార్యాచరణ సామర్థ్యానికి పెరుగుతున్న ప్రాముఖ్యతను మరోసారి చాటిచెప్పిందని అన్నారు.

వేగం అంటే ఇకపై ఒక ప్రత్యేక సామర్థ్యమని వ్యాఖ్యానించారు. స్వల్పకాలిక, వేగవంతమైన యుద్ధాలు అనే విభజన తొలగిపోయిందన్నారు. సుదూరంలోని లక్ష్యాన్ని ఛేదించే ఆయుధాలు, నిరంతర నిఘా అమల్లోకి వచ్చిన నేటి కాలంలో సంప్రదాయ యుద్ధరీతి ఇకపై రక్షణకు హామీ ఇవ్వదని అన్నారు. అంతేకాకుండా సుంకాలను ఆయుధంగా వాడటం, పరస్పర ఆధారిత సప్లై చైన్లకు అంతరాయాలు కలగడం వల్ల, దేశాలు తమ లాజిస్టిక్స్ వ్యూహాలను మార్చుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు.

అపూర్వమైన కార్యాచరణ వేగం

భారత నావికాదళం ఆధునిక పరిజ్ఞానాన్ని సొంతం చేసుకుంటోందని దినేశ్ కె.త్రిపాఠి తెలియజేశారు. 'భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే' బలగాన్ని నిర్మించేందుకు మానవరహిత వ్యవస్థల రోడ్‌మ్యాప్‌కు అనుగుణంగా అన్ని రంగాల్లో కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటమ్ టెక్నాలజీలు, స్వయంప్రతిపత్తి పరిష్కా రాలను అనుసంధానిస్తోందని ఆయన అన్నారు.

# ఓటర్ల జాబితా సవరణపై తెలంగాణ కాంగ్రెస్ అప్రమత్తం

ఈ కబురు, హైదరాబాద్ :

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయనే అనుమానాల నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందిరా భవన్‌లో ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఏజెంట్లు (BLA), సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్లు (SSA)లతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రతి మూడు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా జరిగిన ఈ సమావేశాలకు ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎస్ఎస్ఏ కోఆర్డినేటర్లు, రాష్ట్ర స్థాయి ఎస్ఎస్ఏ కోఆర్డినేటర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా సెక్యులర్ ఓటర్లను లక్ష్యంగా చేసుకుని ఓట్ల తొలగింపు ప్రక్రియ జరుగుతోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు.ఒక రాష్ట్రంలో 90 లక్షలకు పైగా ఓట్లను తొలగించి, కేవలం 30 లక్షల కొత్త ఓట్లను మాత్రమే జాబితాలో చేర్చిన పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ విజయానికి ఓటర్ల తొలగింపు ప్రక్రియ కూడా ఒక కారణమని ఆరోపించారు.బీజేపీ తదుపరి లక్ష్యంగా పంజాబ్, తెలంగాణ రాష్ట్రాలను ఎంచుకుందని మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. ఈ నేపథ్యంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై తెలంగాణ కాంగ్రెస్ ప్రత్యేక నిఘా ఉంచుతుందని తెలిపారు.ప్రతి వారం మంత్రులు తమ తమ నియోజకవర్గాల్లో పర్యటిస్తూ పార్టీ నిర్మాణం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఓటర్ల జాబితా పరిశీలన వంటి అంశాలపై దృష్టి సారిస్తారని ఆయన వెల్లడించారు.రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బూత్ స్థాయి నుంచి పార్టీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, ఓటర్ల జాబితాలో అక్రమాలకు తావులేకుండా చర్యలు చేపట్టడం లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఈ సమీక్ష సమావేశాలను నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు.



## చమురు ధరలు దిగొచ్చాయ్.. డీజిల్ ధరలనూ తగ్గించండి



దిల్లీ: అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినందున డీజిల్ ధరలను తగ్గించాలని, తద్వారా దేశీయ రవాణా రంగానికి ఉపశమనం కల్పించాలని ప్రధాని మోదీకి ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్‌పోర్ట్ కాంగ్రెస్ (ఏఐఎంటీసీ) విజ్ఞప్తి చేసింది. అధిక ఇంధన ధరల కారణంగా దేశవ్యాప్తంగా తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని ఏఐఎంటీసీ జాతీయ అధ్యక్షుడు హరీశ్ సబర్వాల్ తెలిపారు. వాణిజ్య వాహనాల నిర్వహణ వ్యయంలో దాదాపు 60 శాతం వరకు డీజిల్‌దే ఉంటుండటం వల్ల, అధిక ఇంధన ధరల కారణంగా ట్రక్కులు, చిన్న వాణిజ్య వాహనాల యజమానులు, డ్రైవర్లు, వారి కుటుంబాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతోందని తెలిపారు. ఇంధన ధరలు పెరగడం వల్ల రవాణా వ్యయాలు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకూ దారితీస్తోందన్నారు.

## ఎనర్జీపై 170 బిలియన్ డాలర్లకు పెట్టుబడులు



న్యూఢిల్లీ: దేశీయంగా ఇంధనాలకు డిమాండ్ పెరుగుతుండటం, స్వచ్ఛ ఇంధనాలవైపు భారత్ వేగంగా మళ్లుతుండటం తదితర అంశాల నేపథ్యంలో ఎనర్జీ రంగంపై పెట్టుబడులు భారీగా పెరుగుతున్నాయి. సౌర విద్యుత్, ఆయిల్ రిఫైనింగ్ కార్యకలాపాలు వేగంగా విస్తరిస్తుడటంతో పెట్టుబడులు 2026లో 170 బిలియన్ డాలర్లకు చేరవచ్చని అంచనా వేస్తున్నట్లు ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఈఏ) ఒక నివేదికలో వెల్లడించింది.

ఎనర్జీ రంగంపై పెట్టుబడులు గత ఐదేళ్లుగా ఏటా 11 శాతం వృద్ధి చెందుతుండగా, వార్షికంగా సోలార్ ఫొటోవోల్టెయిక్ (పీవీ) ఏటా 25 శాతం, ఆయిల్ రిఫైనింగ్‌లో 23 శాతం పెరిగాయని పేర్కొంది. మొత్తం ఎనర్జీ రంగంలో ఇన్వెస్ట్‌మెంట్‌లో ఈ రెండు రంగాల వాటా దాదాపు పావు శాతం ఉన్నట్లు తెలిపింది. భారీ పెట్టుబడుల దన్నుతో 2030 నాటికి రిఫైనింగ్ సామర్థ్యాలు 15 శాతం మేర పెరగనున్నట్లు రిపోర్ట్ పేర్కొంది. బొగ్గు సరఫరాకు సంబంధించి గత దశాబ్దకాలంలో భారత్ పెట్టుబడులు మూడింతలు పెరిగినట్లు వివరించింది. నివేదికలో మరిన్ని విశేషాలు..

ఇటు విద్యుదుత్పత్తికి, అటు పారిశ్రామిక అవసరాలకి బొగ్గుకు భారీ డిమాండ్ కొనసాగుతోంది. దేశీయంగా ప్రస్తుతం 1 బిలియన్ టన్నులుగా ఉన్న బొగ్గు ఉత్పత్తిని 2030 నాటికి 1.5 బిలియన్ టన్నులకు పెంచుకోవాలని భారత్ నిర్దేశించుకుంది. ఈ క్రమంలో 2026లో బొగ్గు సరఫరాపై పెట్టుబడులు 13 బిలియన్ డాలర్లకు చేరనున్నాయి.

పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు గ్రిడ్ ఆధునీకరణ, బ్యాటరీ స్టోరేజ్‌పైనా భారత్ మరింతగా ఇన్వెస్ట్ చేస్తోంది. దేశీయంగా స్థాపిత విద్యుదుత్పత్తి సామర్థ్యానికి సంబంధించిన పెట్టుబడుల్లో ప్రస్తుతం సౌర, పవన విద్యుత్ వాటా సగానికి పైగా ఉంటోంది. దీనితో విద్యుత్ పంపిణీ, స్టోరేజ్ వ్యవస్థలను అప్‌గ్రేడ్ చేయాల్సిన అవసరం పెరుగుతోంది.

2020 నుంచి జల విద్యుత్, అణు విద్యుత్‌పై పెట్టుబడులు మూడు రెట్లు పెరిగాయి. ప్రస్తుతం 9 గిగావాట్లుగా ఉన్న అణు విద్యుత్ సామర్థ్యాన్ని 2047 నాటికి 100 గిగావాట్లకు పెంచుకోవాలని భారత్ నిర్దేశించుకుంది. దీనికి అనుగుణంగా 49 శాతం వరకు విదేశీ ఓనర్‌షిప్‌తో రియాక్టర్ల నిర్మాణానికి ప్రైవేట్ కంపెనీలకు అనుమతినిస్తూ 2205లో సంస్కరణలను ప్రవేశపెట్టింది.

ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్‌పై 2026లో పెట్టుబడులు 26 బిలియన్ డాలర్లకు చేరనున్నాయి. గత ఐళ్లుగా ఇవి వార్షికంగా 15 శాతం మేర పెరుగుతున్నాయి. పునరుత్పాదక విద్యుత్‌ను, జాతీయ.. రార్ట్రయ గ్రిడ్‌లకు అనుసంధానించేందుకు ఉద్దేశించిన గ్రీన్ ఎనర్జీ కారిడార్ ప్రోగ్రాంతో 3,000 కి.మీ. పైగా ట్రాన్స్‌మిషన్ లైన్లు ఏర్పాటయ్యాయి. తదుపరి దశల పనులు కొనసాగుతున్నాయి.

# పాత ఆభరణాలిచ్చి కొత్తవి తీసుకుందాం

**పసిడి కొనుగోలుదార్లలో మారుతున్న ధోరణి**

పసిడి ధర అధిక స్థాయుల్లో కొనసాగుతుండటంతో కొత్త ఆభరణాలు కొనేందుకు పూర్తి మొత్తాన్ని వెచ్చించడానికి బదులు.. పాత వాటినే మార్చేసి, ఆ వచ్చిన డబ్బులకు మరికొంత కలిపి కొత్తవి తీసుకుందామనే ధోరణి ఇటీవల కొనుగోలుదార్లలో పెరుగుతోంది. పాత ఆభరణాలను మార్చి కొత్తవి తీసుకోవాలనే ఆలోచన ఇప్పటిదేమీ కాదు. అయితే ప్రజల్లో నెలకొన్న కొన్ని సందేహాలు, భయాల కారణంగా పసిడి ఆభరణాల మార్పిడి విషయంలో వాళ్లు వెనకడుగు వేస్తుంటారు. పసిడి స్వచ్ఛతను సరిగ్గా నిర్ధారిస్తారా? వేరొక నగల వ్యాపారి వద్ద కొన్న ఆభరణాలకు సరైన ధర ఇస్తారా? ఏవేవో రుసుముల పేరుతో ఛార్జీలు వేసి తుది విలును తగ్గిస్తారా? అనే విషయాలపై ప్రజలు ఆందోళన చెందుతుంటారు. పాత ఆభరణాలను మార్చుకునే కుటుంబం అది నెక్లెస్ కావచ్చు లేదా ఏళ్ల పాటు దాచిపెట్టిన చిన్న, విరిగిన ముక్క కావచ్చు.. అందులోని ప్రతి గ్రాముకూ సహేతుక విలువను పొందాలనే కోరుకుంటుంది.

**ఈ ఆలోచన సరైనదేనా?**

పసిడి ధర అధిక స్థాయుల్లో కొనసాగుతున్నప్పుడు.. పాత ఆభరణాలను మార్చి కొత్తవి తీసుకోవడం మంచి ఆలోచనేనా? అంటే అవుననే అభిప్రాయం వినిపిస్తోంది. ప్రస్తుత అధిక ధరల వద్ద కొత్త డిజైన్లతో కూడిన ఆభరణాల కొనుగోలు కోసం.. పాత ఆభరణాల విలువను ఉపయోగించుకోవడానికి బంగారం మార్పిడి ప్రజలకు వీలు కల్పిస్తుంది. ఇది కొనుగోలు ఒత్తిడిని తగ్గించడంతో పాటు ఇప్పటికే ఉన్న పుత్తడి ఆస్తులను మరింత ఉపయోగకరంగా మారుస్తుంది. ఇది దేశానికి కూడా విస్తృత ప్రయోజనం చేకూరుస్తుంది. దేశం ప్రతి సంవత్సరం భారీ పరిమాణంలో బంగారాన్ని దిగుమతి చేసుకుంటున్నందున, పాత ఆభరణాలను రీసైక్లింగ్ చేయడం, మార్పిడి చేసుకోవడం ద్వారా కొత్త దిగుమతులపై ఆధారపడటం తగ్గి, విదేశీ మారక నిల్వల వాడకాన్ని తగ్గిస్తుంది. దీనివల్ల పాత ఆభరణాల మార్పిడి అనేది కొనుగోలుదార్లకు



భారాన్ని తగ్గించే ఆర్థికపరమైన నిర్ణయమే కాకుండా.. భారతదేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో పాలుపంచుకోవడానికి మరింత సమర్థమైన, సుస్థిరమైన మార్గంగా కూడా మారుతోంది.

# సంప్రదాయ కోడింగ్ శకం ముగిసినట్లే

**వాటిని ఏఐ వేగంగా భర్తీ చేస్తోంది**

**కృత్రిమ మేధతో కలిసి పనిచేయడం నేర్చుకోవాలి**

**గూగుల్ మాజీ సీఈఓ ఎరిక్ షమిట్**


**'సాఫ్ట్‌వేర్ అంటే కోడింగ్ బాగా వచ్చి ఉండాలి' అన్నది నిన్నటి మాట. ప్రోగ్రామర్లు కుస్తీలు పడి కోడ్ లైన్ రాసే యుగం ఇక అంతరించినట్లేనని గూగుల్ మాజీ సీఈఓ ఎరిక్ షమిట్ అభిప్రాయపడ్డారు. సాఫ్ట్‌వేర్‌ను సిద్ధం చేసే విషయంలో కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత వేగంగా మార్పులు తీసుకొస్తోందని వివరించారు. స్పెషల్ కాంపిటీటివ్ స్టడీస్ ప్రాజెక్ట్ పంచుకున్న ఒక షార్ట్ వీడియోలో ఎరిక్ పలు అంశాలపై ఏమన్నారంటే..**

**టూల్స్‌కు మార్గనిర్దేశం చేయాలంతే..**

ఐటీ ఇంజినీర్లు ఇంకా పాత పద్ధతుల్లో కోడింగ్ చేయడాన్ని ఆపేయాలి. ఎందుకంటే ఏఐ సిస్టమ్స్ సొంతంగా కోడ్‌ను సృష్టించే సామర్థ్యాన్ని పెంచుకుంటున్నాయి. ప్రోగ్రామర్లు ఇక ఏఐ టూల్స్‌కు మార్గనిర్దేశం ఇస్తూ, పర్యవేక్షించే దిశగా అడుగులు వేయాలి. ప్రతి ఇన్‌స్ట్రక్షన్‌ను సొంతంగా, మాన్యువల్‌గా రాయడం ఆపేయాలి. గతేడాది చివరి నుంచి చాలా మంది అగ్రగామి ఇంజినీర్లు తమ కోడింగ్‌లో చాలా భాగాన్ని సొంతంగా రాయడం ఆపేశారు. ఏం కావాలో ఏఐ టూల్స్‌కు వివరిస్తే, సాఫ్ట్‌వేర్‌లో చాలా భాగాన్ని మనుషుల కంటే వేగంగా సిద్ధం చేస్తున్నాయి.

**భవిష్యత్తు ప్రోగ్రామింగ్‌కు కీలకం అదే..**

50 ఏళ్ల పాటు ప్రోగ్రామింగ్‌లోనే గడిపిన నాకు, ఈ వేగవంతమైన మార్పులు కొద్ది పాటి శోకాన్ని కలిగిస్తున్నాయి. మేనేజర్లు ఇక తమ బృందాన్ని 'ఆరు నెలల కిందట చేసినట్లు కోడింగ్ ఇంకా ఎందుకు రాస్తున్నార'ని అడగాల్సిన తరుణం ఆసన్నమైంది. ఇపుడు డెవలపర్లు కేవలం పర్యవేక్షించడం, టెస్టింగ్ చేయడం, ఏఐ అందించిన అవుట్‌పుట్‌ను మరింత రిఫైనింగ్ చేయడం వంటివాటిపై దృష్టి పెట్టాలి. అంతే కానీ మొదటి నుంచీ సాఫ్ట్‌వేర్ మొత్తాన్నీ రాసుకుంటూ పోకూడదు. ఏఐ వ్యవస్థలను అర్థం చేసుకుని, సరైన ప్రశ్నలు అడగడం కూడా నేర్చుకోవాలి. ఇదే భవిష్యత్ ప్రోగ్రామింగ్‌కు కీలక నైపుణ్యంగా మారనుంది. పరిశ్రమల్లో వేగంగా మార్పులుఏఐ రాకతో సాఫ్ట్‌వేర్ ఉత్పాదకత పెరగనుంది. దీని వల్ల వ్యక్తులు అత్యంత అద్భుతమైన అప్లికేషన్లను సృష్టించే అవకాశం



వస్తోంది. అంతక్రితం మొత్తం ఇంజినీర్ల బృందం ఎక్కువ సమయం పాటు కష్టపడితే కానీ అప్లికేషన్ల సృష్టి జరిగేది కాదు. ఏఐ వల్ల ప్రోగ్రామింగ్ ఉద్యోగాలు పూర్తిగా పోవు. ఏఐతో కలిసే సాఫ్ట్‌వేర్ డెవలపర్లు

# ఆర్‌బీఐ వడ్డీ రేట్లు పెంచకపోవచ్చు

**స్వల్పకాలిక లక్ష్యాలకు డెట్ ఫండ్లు ఉత్తమం**

**మిరే అసెట్ ఫిక్స్‌డ్ ఇన్‌కం హెడ్ బసంత్ బాఫ్నా**

**ప్రపంచవ్యాప్త భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ద్రవ్యోల్బణ భయాలు మన స్టాక్‌మార్కెట్లనూ వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈక్విటీతో పాటు స్థిరాదాయ పథకాల ద్వారా సరైన వైవిధ్యాన్ని పాటించాలని, మిరే అసెట్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ ఫిక్స్‌డ్ ఇన్‌కం హెడ్ బసంత్ బాఫ్నా సూచించారు. పెట్టుబడులను కాపాడుకుంటూ, ఆర్థిక లక్ష్యాలను సాధించేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని 'ఈనాడు' ఇంటర్వ్యూలో సూచించారు. ఆ వివరాలివీ..**

**మార్కెట్లలో బాండ్ల రాబడి, బ్యాంకు రుణాల పరిస్థితి ఏమిటి ?**

గత డిసెంబరుకు 6.8% వద్ద ఉన్న బాండ్ల రాబడులు, మార్చి నెలాఖరుకు 7.37.4 శాతానికి చేరుకున్నాయి. ప్రస్తుతం ఏడాది విభాగంలో రాబడి 7.87.9% స్థాయికి చేరింది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ద్రవ్యోల్బణ భయాల వల్ల పెట్టుబడిదారులు నగదు లేదా షార్ట్ టర్మ్ పెట్టుబడులపై ఆసక్తి చూపడమే దీనికి కారణం. కార్పొరేట్ సంస్థలకు మార్కెట్ కంటే తక్కువ వడ్డీకే రుణాలిచ్చిన బ్యాంకుల వద్ద అదనపు నగదు కరిగిపోయింది.

**జూన్ సమీక్షలో ఆర్‌బీఐ వడ్డీ రేట్లు పెంచుతుందా ?**

ఎల్‌నినో ప్రభావం వల్ల పప్పుధాన్యాలు, కూరగాయల ధరలు పెరిగే అవకాశం ఉన్నా.. గోధుమలు, బియ్యం ఉత్పత్తిలో గత 10 ఏళ్లుగా మన దేశం మిగులు సాధించింది. చమురు ధరల పెరుగుదల, ప్రతికూల రుతుపవనాల వల్ల ద్రవ్యోల్బణంపై 4050 బేసిస్ పాయింట్ల ప్రభావం పడినా, అది సుమారు 5.55.6 శాతంగా ఉంటుంది. ఇది ఆర్‌బీఐ నిర్దేశించిన పరిమితికి లోబడే ఉన్నందున వడ్డీ రేట్లను పెంచకపోవచ్చు. వడ్డీ రేట్లను పెంచే బదులు, ప్రవాస భారతీయుల పథకాల ద్వారా విదేశీ నిధులను సమీకరించడం వంటి ప్రత్యామ్నాయాలను ఆర్‌బీఐ అన్వేషించాలి.

**డాలరుతో పోలిస్తే రూపాయి విలువ పతనంపై మీ విశ్లేషణ ఏమిటి ?**

అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే, మన దేశ వడ్డీ రేట్లు, ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉండటం వల్ల సిద్ధాంతపరంగా రూపాయి విలువలో పతనం సహజం. మన ఎగుమతుల కంటే దిగుమతులు ఎక్కువ కాబట్టి, ఎప్పుడూ కరెన్సీ లోటు ఉంటుంది. దీన్ని భర్తీ చేయడానికి అవసరమైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు(ఎఫ్‌డీఐ), విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు (ఎఫ్‌పీఐ) ఆశించిన స్థాయిలో రావడం లేదు. భవిష్యత్తులో విదేశీ పెట్టుబడిదారుల బాండ్లపై విత్‌హోల్డింగ్ పన్ను తగ్గించడం లేదా బ్లూమ్‌బర్గ్ బార్‌క్లేస్ గ్లోబల్ ఇండెక్స్‌లో మన దేశాన్ని చేర్చడం వంటివి జరిగితే విదేశీ నిధులు తిరిగి మన దేశంలోకి వచ్చే అవకాశం ఉంది.

**మదుపరులు ఎలాంటి వైవిధ్యం పాటించాలి ?**

పెట్టుబడిదారులు తమ ఆర్థిక లక్ష్యాలు, సమయాన్ని బట్టి పథకాలను ఎంచుకోవాలి. మీ జీతం బ్యాంకు ఖాతాలో ఉంటే పెద్దగా వడ్డీ రాదు, కానీ అదే డబ్బును 15 రోజుల పాటు లిక్విడ్ ఫండ్లలో పెడితే 6.5% వడ్డీ పొందొచ్చు. మీరు మూడు నెలల తర్వాత విహార యాత్రకు వెళ్లాలనుకున్నారు.. లేదా 78 నెలల తర్వాత బీమా ప్రీమియంలాంటివి చెల్లించాలి.. ఇలాంటప్పుడు ఆ మొత్తాలను ఆ వ్యవధికి సరిపోయే డెట్ ఫండ్లలో మదుపు చేసుకోవచ్చు. దీని ద్వారా సుమారు 7.5% రాబడి పొందొచ్చు. ఎఫ్‌డీలను మధ్యలో తీసుకుంటే అపరాధ రుసుము చెల్లించాలి. లిక్విడ్ ఫండ్లలో ఇలాంటి ఇబ్బంది ఉండదు. కావాల్సినప్పుడు డబ్బు వెనక్కి తీసుకోవచ్చు. మీ ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా, ఎంత చిన్న మొత్తమైనా వీటిలో మదుపు చేసుకోవచ్చు.



**రిటెయిల్ పెట్టుబడిదారులు స్థిరాదాయ పథకాల (డెట్) వైపు ఆసక్తి చూపించకపోవడానికి కారణం ఏమిటి ?**

స్థిరాదాయ పథకాలైన డెట్ ఫండ్లపై అవగాహన పెరగాల్సి ఉంది. చాలా మంది 1113% రాబడి ఆశించి ఈక్విటీలను ఎంచుకుంటున్నారు. పిల్లల పెళ్లి లేదా చదువు కోసం 20 ఏళ్ల దీర్ఘకాలిక లక్ష్యంతో పెట్టుబడి పెడితే, భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధితో పాటు, ఈక్విటీ ఫండ్లలో 12 15% రాబడి ఇవ్వగలవు. కానీ, స్వల్పకాలిక అవసరాలకు ఈక్విటీల్లో మదుపు చేస్తే, మార్కెట్ హెచ్చుతగ్గుల్లో నష్టాలు రావచ్చు.

# ఏఐ, ఎంఎల్‌లో 32% పెరిగిన నియామకాలు

దిల్లీ: దేశంలో కృత్రిమమేధ(ఏఐ), మెషీన్ లెర్నింగ్ (ఎంఎల్) విభాగాల్లో ఏప్రిల్‌లో 32% మేర నియామకాలు పెరిగినట్లు కేంద్ర ఆర్థిక శాఖ శనివారం విడుదల చేసిన నెలవారీ ఆర్థిక సమీక్ష నివేదిక వెల్లడించింది. దీని ప్రకారం 2025 ఏప్రిల్‌తో పోలిస్తే 2026 ఏప్రిల్‌లో వైట్‌కాలర్ ఉద్యోగాల నియామకాలు 6% మేర పెరిగాయి. ఇందుకు ఐటీయేతర రంగాలు ఊతమిచ్చాయి. ముఖ్యంగా బీమా రంగంలో 21%, బీపీఓ/ఐటీఈఎస్ రంగాల్లో 15%, స్థిరాస్తి రంగంలో 12%, వైద్యఆరోగ్య రంగంలో 11% మేర నియామకాలు పెరిగాయి. ఫ్రెషర్ల నియామకం 11% వృద్ధి చెందింది. ఇందుకు ఆతిథ్య, బీమా రంగాలు ఎక్కువ దోహదం చేశాయి. తయారీ రంగంలో ఉద్యోగ నియామకాలు 2025 ఏప్రిల్‌లో నెమ్మదించినా, 2026 ఏప్రిల్‌లో మాత్రం పురోగతి కనిపించింది. 1529 ఏళ్ల వయసు మధ్య యువతలో నిరుద్యోగ రేటు ఏప్రిల్‌లో 15.3% మేర నమోదైంది. ఇది గ్రామీణ యువతలో 14.1% ఉండగా, పట్టణ యువతలో 18 శాతంగా ఉంది. అందులోనూ పట్టణ ప్రాంత పురుషుల్లో నిరుద్యోగ రేటు 15.9% మేర ఉండగా, మహిళల్లో 24.5% కనిపించింది. మహిళలకున్న ఇంటి బాధ్యతలు, రవాణాపరమైన ఇబ్బందులు ఇందుకు ప్రధాన కారణం. మొత్తంగా భారత్ కార్మిక మార్కెట్ స్థిరంగా సాగుతోంది. ఉద్యోగ కల్పన స్థాయి నుంచి క్రమంగా నాణ్యమైన ఉద్యోగాలవైపు పయనిస్తోంది. దేశీయ ఆర్థిక వ్యవస్థ బలంగానే సాగుతున్నట్లు ఈ ఆర్థిక నివేదిక వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు పెరిగినా, సరఫరా వ్యవస్థలో ఇబ్బందులు ఎదురైనా, ఆర్థిక పరిస్థితులు సంక్లిష్టంగా మారినా భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం ఏప్రిల్‌లో తన సహజమైన వృద్ధి బాటలోనే నడిచినట్లు పేర్కొంది. 2025 ఏప్రిల్‌తో పోలిస్తే 2026 ఏప్రిల్‌లో ఇవే బిల్లుల జనరేషన్, పీఎంఐ తయారీ సూచీలో కొంత తరుగుదల కనిపించినా పీఎంఐ సేవలు, విద్యుత్తు వినియోగం,



కీలక మౌలిక రంగాల్లో వృద్ధి సానుకూలంగా నమోదైనట్లు తెలిపింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వాహన అమ్మకాలు పెరిగినట్లు వెల్లడించింది. ముఖ్యంగా ద్విచక్ర, త్రిచక్ర, ప్యాసింజర్ వాణిజ్య వాహనాలు, ట్రాక్టర్ల అమ్మకాలు బాగున్నట్లు తెలిపింది. దేశీయ విమాన ప్రయాణికుల సంఖ్య మాత్రం 1.3% తగ్గినట్లు పేర్కొంది. ఈ సారి వర్షాలు సాధారణం కంటే తక్కువగానే ఉండనున్న నేపథ్యంలో ఆర్థిక కార్యకలాపాలు కొంత మందగమనంలో సాగే వీలున్న నేపథ్యంలో రాబోయే నెలల్లో మొత్తం వినియోగ గిరాకీ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే అవకాశం ఉందని ఈ నివేదిక వెల్లడించింది.

## రణ్‌వీర్‌ను కాదు.. ఆ ఫిల్మ్ ఫెడరేషన్‌ను బ్యాన్ చేయాలి:



ఇండస్ట్రీలో చర్చనీయాశమైన రణ్‌వీర్ సింగ్ బ్యాన్‌పై దర్శకుడు రామ్ గోపాల్ వర్మ స్పందించారు. 'డాన్ 3' వివాదానికి సంబంధించి ఈ బాలీవుడ్ నటుడిపై 'ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయిస్' విధించిన ఆంక్షలను ఆయన (Ram Gopal Varma) తప్పుపట్టారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. ఆ ఫిల్మ్ ఫెడరేషన్‌పై నిషేధం విధించాలని అన్నారు.

"గాంధీజీ పంథాలో అంటూ ఎఫ్‌డబ్ల్యూఐసీఈ విధించిన ఈ నిషేధం చూస్తుంటే.. వారిపై వారే వేసుకునే ఒక పెద్ద జోక్‌లా కనిపిస్తోంది. వాళ్లు చెబుతున్నట్లు ఇది పరిశ్రమను, కార్మికులను రక్షించే ప్రయత్నం కాదు. తమ (FWICE) పట్టును కోల్పోకుండా చూసుకోవడం కోసం చేస్తోన్న చర్యలు. వాళ్లు 5 నుంచి 50 లక్షల మంది కార్మికుల తరపున మాట్లాడుతున్నామని చెబుతున్నారు. కానీ నిజం ఏంటంటే ఆ లక్షలాది మందిలో చాలామందికి ఈ వివాదానికి సంబంధించిన అసలు నిజాలు తెలియవు"

'అసలు ఇది న్యాయస్థానము కాదు, ప్రభుత్వ గుర్తింపు పొందిన నియంత్రణ సంస్థా కాదు. చట్టపరమైన నిబంధనలను పూర్తిగా పక్కన పెట్టి.. ఒక నిర్దిష్ట ఎజెండాతో ప్రైవేటుగా సమావేశమయ్యే కొందరు వ్యక్తులు ఈ తీర్పును ముందే డిసైడ్ చేస్తారు. 'ధురంధర్' సినిమా భారీ విజయంతో రణ్‌వీర్ సింగ్ సాధించిన క్రేజ్ చూసి భయపడుతోన్న కొందరు నటులు కూడా ఇందులో సభ్యులుగా ఉన్నారు" అని వర్మ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. థియేటర్లలో టికెట్లు అమ్ముడయ్యేది రణ్‌వీర్ సింగ్ (Ranveer Singh) లాంటి స్టార్ల వల్లే అని.. ఇలాంటి సంస్థల వల్ల కాదని రామ్ గోపాల్ వర్మ అభిప్రాయపడ్డారు. రణ్‌వీర్ లాంటి స్టార్లే ఆ లక్షలాది మంది కార్మికులకు ఉపాధిని కల్పిస్తున్నారని తెలిపారు.



## వ్యాపారవేత్తగా దీపిక?

ఓవైపు సినిమాలు, మరోవైపు తల్లిగా మాతృత్వాన్ని ఆస్వాదిస్తూనే తన రాబోయే ప్రాజెక్టుల కోసం చకచకా సిద్ధమవుతోంది బాలీవుడ్ కథానాయిక దీపికా పదుకొణె. ప్రస్తుతం 'కింగ్'తో బిజీగా ఉన్న ఈమె... ఇప్పుడు ఓ వ్యాపారవేత్తగా రంగంలోకి దిగబోతుందట. తాజాగా ఓ సినిమా కోసం దర్శకురాలు జోయా అక్తర్‌తో దీపిక చేతులు కలిపినట్లు తెలుస్తోంది. మహిళా ప్రాధాన్య కథగా దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం. "సామాజిక అణచివేతను అధిగమించి.. ఓ భారీ వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన ఓ మహిళ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంది. ఇందులో శక్తిమంతమైన పాత్రలో కనిపించనుంది దీపిక. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాణంలో రాబోతున్న ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుంద''ని దీపిక సన్నిహిత వర్గాలు తెలిపాయి.

## జులైలో 'చెన్నై లవ్‌స్టోరీ'

కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరీ ప్రియ జంటగా దర్శకుడు సాయి రాజేశ్ సొంత కథతో స్వయంగా నిర్మించిన చిత్రం 'చెన్నై లవ్‌స్టోరీ'. రవి నంబూరి దర్శకుడు. ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సినిమాని జులైలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. "ఇది బలమైన భావోద్వేగాలతో నిండిన అందమైన ప్రేమకథతో రూపొందింది. కచ్చితంగా అందరికీ గుర్తుండిపోయేలా ఉంటుంది. త్వరలో విడుదల తేదీ ప్రకటిస్తాం'' అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి మణిశర్మ సంగీతమందిస్తున్నారు. విశ్వాస్ డేనియల్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు





## టాక్సిక్ డైలాగ్స్... నాకో హోంవర్క్

"టాక్సిక్'ను యాక్షన్, డ్రామా లాంటి అంశాలతో తీర్చిదిద్దినప్పటికీ.. ఆధునిక ప్రేమ, సంబంధాలను ఇందులో చూపించిన విధానం చాలా కొత్తగా ఉంటుంద"ని అంటోంది అందాల తార కియారా అడ్వాణీ. యశ్ హీరోగా నటిస్తున్న చిత్రమిది. ఇందులో కియార కథానాయిక. త్వరలో ఈ చిత్రం థియేటర్లలోకి రాబోతుంది. ఈ నేపథ్యంలోనే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కియార ఈ సినిమా గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది. "టాక్సిక్'ని రెండు భాషల్లో చిత్రీకరణ చేశారు. నాకదే అతి పెద్ద సవాలుగా మారింది. ఎందుకంటే ఇంగ్లిష్, కన్నడ రెండింటిలోనూ ఒకేసారి చిత్రీకరణలో పాల్గొనడం ఇదే మొదటిసారి. ముందుగా ఇంగ్లిష్ షాట్ పూర్తి చేసి.. ఆ తర్వాత కన్నడలో షూటింగ్ చేసేవాళ్లం. కన్నడ నా మాతృభాష కాకపోవడంతో ఈ సినిమాలో పనిచేయడం కష్టంగా అనిపించింది. కొన్నిసార్లు షూటింగ్‌కు ముందు రోజు రాత్రే నా డైలాగ్‌లను బట్టీ పట్టేదాన్ని. నాకిది హోంవర్క్‌లా అయిపోయింది. స్కూల్లో పాఠాలను కంఠస్తం చేసిన రోజులు గుర్తుకొచ్చాయి. నటీనటులు సెట్‌కు వచ్చే ముందే వారి డైలాగ్‌లను తెలుసుకోవాలి. మిమ్మల్ని నిద్రలోంచి లేపి అడిగినా కూడా మీకు మీ సంభాషణలు గుర్తు రావాలి" అని చెప్పుకొచ్చింది కియార.

**కియారా అడ్వాణీ**

## 'ప్రేమలు 2' ఇప్పుడే కాదు!




భాషతో సంబంధం లేకుండా సినీప్రియుల్ని విశేషంగా ఆకట్టుకుంది 'ప్రేమలు' చిత్రం. మలయాళ హీరో నస్లేన్, కథానాయిక మమితా బైజులకు యువతలో మంచి క్రేజ్‌ని తెచ్చిపెట్టిన సినిమా ఇది. చిన్న చిత్రంగా థియేటర్లలోకి వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సాధించడంతో గతంలోనే ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'ప్రేమలు 2' వస్తుందని ప్రకటించింది చిత్రబృందం. అయితే తాజాగా ఈ సీక్వెల్ కొన్ని సాంకేతిక కారణాలు వల్ల వాయిదా పడిందని వెల్లడించాడు హీరో నస్లేన్. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. "ప్రస్తుతానికి స్క్రిప్ట్ సమస్యల కారణంగా 'ప్రేమలు' తదుపరి భాగాన్ని తీసుకువచ్చే ప్రణాళికలు వాయిదా పడ్డాయి. ఈ సీక్వెల్ స్క్రిప్ట్ ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా లేని కారణంగా అధికారికంగానే ఈ ప్రాజెక్ట్‌ని నిలిపివేశారు. బహుశా భవిష్యత్తులో దీనికి సన్నాహాలు జరగవచ్చు"అని అన్నాడు.

## స్టార్‌డమ్‌ను వదిలి విజయ్ రాజకీయాల్లోకి రావడం హర్షణీయం: రామ్‌చరణ్

చెన్నై: సినీ కెరీర్ అత్యున్నత స్థాయిలో ఉన్నప్పుడు, ఆ స్టార్‌డమ్‌ను వదిలి ప్రజాసేవ కోసం నటుడు విజయ్ రాజకీయాల్లోకి రావడం హర్షణీయమని కథానాయకుడు రామ్‌చరణ్ (Ram Charan) అన్నారు. బుచ్చిబాబు దర్శకత్వంలో ఆయన నటించిన తాజా చిత్రం 'పెద్ది'. జూన్ 4న (peddi movie release date) పాన్ ఇండియా మూవీగా విడుదల కానుంది. జాన్వీకపూర్ కథానాయిక. చిత్ర ప్రచారంలో భాగంగా చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో రామ్‌చరణ్, దర్శకుడు బుచ్చిబాబు, నటుడు శివరాజ్‌కుమార్, సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామ్‌చరణ్ మాట్లాడారు. ''సీఎం జోసెఫ్ విజయ్‌ను చూసి సినీ ఇండస్ట్రీకి చెందిన వ్యక్తిగా నేను ఎంతో గర్వపడుతున్నా. విజయ్‌తో పాటు తమిళనాడు ప్రజలకు శుభాకాంక్షలు. చెన్నై వచ్చినప్పుడల్లా సొంత ఊరికి వచ్చినట్లు అనిపిస్తుంది. మా కుటుంబానికి ఈ నగరంతో ఎంతో అనుబంధం ఉంది. 'పెద్ది' కోసం మేమంతా రెండున్నరేళ్లు కష్టపడ్డాం. నేను 285 రోజులు షూటింగ్‌లో పాల్గొన్నా. మా దర్శకుడు బుచ్చిబాబు (peddi movie director) అయితే.. ఐదారేళ్లు కష్టపడ్డాడు. ఏఆర్ రెహమాన్ అద్భుతమైన పాటలు ఇచ్చారు. గత పది, పదిహేను రోజులుగా నిర్విరామంగా పనిచేస్తూనే ఉన్నారు. శివన్న తెరపై కనిపిస్తే ఒక ఫైర్ వచ్చినట్లు అనిపిస్తుంది. 'జైలర్'లో ఆయన ప్రజెన్స్ గూస్‌బంప్స్ వచ్చేలా ఉంటుంది. కళ్లతోనే హావభావాలు, నటన పలికిస్తారు'' ''రోబో'' సహా ఎన్నో అద్భుతమైన సినిమాలకు రత్నవేలు



పనిచేశారు. ఆయన ప్రతి ఫ్రేమ్ అద్భుతంగా ఉంటుంది. ఈ సినిమాకు ఆయన అనుభవం ఎంతో పనికొచ్చింది. దివ్యేందు (divyenndu in peddi), నేను ఒకే ఎత్తు ఉన్నా, సినిమాలో మా యాటిట్యూడ్ ఆరున్నర అడుగుల పైనే ఉంటుంది. ఈ సినిమాను కష్టంతో కాదు, ఇష్టంతో చేశాం. 'పెద్ది' కోసం మూడు ఆటలు ఆడటమే కాదు, అందుకు తగినట్లు మారడం కష్టమే. కానీ, బుచ్చి స్క్రిప్ట్ డిమాండ్ అలాంటింది. 'పెద్ది' మూవీ ఇండస్ట్రీ గర్వపడేలా చేస్తుంది. ఇదొక బ్యూటిఫుల్ ఎంటర్‌టైనర్. (peddi movie story) చిన్న సందేశం కూడా ఉంటుంది. ఇక మా హీరోయిన్ జాన్వీకపూర్ నిబద్ధత కలిగిన నటి. తల్లి వారసత్వాన్ని తప్పక కొనసాగిస్తుంది. తెలుగు వారిలాగానే తమిళ ప్రజలకు సినిమాలంటే ఎంతో ఇష్టం. సినిమా థియేటర్లు, హోటళ్లు అన్నీ ఎంతో క్లీన్ ఉంటాయి. అలాగే మా సినిమాను కూడా ఆదరించండి'' అని రామ్‌చరణ్ అన్నారు



## సిగ్మా.. విడుదల ఖరారు

సందీప్ కిషన్ 'సిగ్మా' సినిమాతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన హీరోగా నటించిన ఈ చిత్రంతో జాసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించిన ఈ సినిమా జులై 31న థియేటర్లలోకి రానున్నట్లు శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా దర్శకుడు జాసన్ సంజయ్ మాట్లాడుతూ.. "నా జీవితంలో ఈ చిత్ర ప్రయాణం ఎంతో ప్రత్యేకం. నా విజన్‌ని నమ్మి, ప్రతి దశలోనూ అండగా నిలిచిన నిర్మాణ సంస్థకు కృతజ్ఞతలు. సినిమా చాలా బాగా వచ్చింది. దీన్ని ప్రేక్షకులకు చూపించేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నామ''న్నారు. "ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని అందిస్తుందని నమ్ముతున్నాం'' అంది చిత్ర నిర్మాణ సంస్థ. ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటించగా.. రాజు సుందరం, సంపత్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. దీనికి తమన్ సంగీతమందిస్తున్నారు. కృష్ణన్ వసంత్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు.

# విజయకేతనం అందుకునేది ఎవరు?

**ఐపీఎల్ తుది అంకానికి చేరుకుంది**
**విజేత ఎవరో మరో రోజులోనే తేలనుంది**
**టైటిల్ పోరులో ఆర్సీబీ, గుజరాత్ తలపడనున్నాయి**
**ఎవరు విన్నరో.. మరెవరు రన్నరో..**
**అనే ఉత్కంఠ అభిమానుల్లో నెలకొంది**

గతేడు ఛాంపియన్‌గా నిలిచిన ఆర్సీబీ.. ఈ సీజన్‌లోనూ సత్తా చాటి ఫైనల్‌కు చేరుకున్న తొలి జట్టుగా నిలిచింది. క్వాలిఫయర్ 1లో ఆర్సీబీ చేతిలో ఓటమి పాలైన గుజరాత్.. క్వాలిఫయర్ 2లో నెగ్గి తుదిపోరుకు సిద్ధమైంది. వరుసగా రెండోసారి విజేతగా నిలవాలని ఆర్సీబీ ఉవ్విళ్లూరుతుంటే.. బెంగళూరుపై ప్రతీకారం తీర్చుకుని టైటిల్‌ను సొంతం చేసుకోవాలని గుజరాత్ టైటాన్స్ చూస్తోంది. సొంతమైదానంలో మ్యాచ్ జరుగుతుండటం గుజరాత్ టైటాన్స్‌కు కలిసొచ్చే అంశమైనప్పటికీ బెంగళూరు జట్టును అంత తక్కువగా అంచనా వేయడానికి లేదు.

**అమీతుమీలో ఇవీ గణాంకాలు..!**
ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్‌లో ఇప్పటి వరకు 9 సార్లు ముఖాముఖి తలపడ్డాయి. ఈ ఇరు జట్లు 2022లో రెండు సార్లు, 2023లో ఒక సారి, 2024లో రెండు సార్లు, 2025లో ఒక సారి, 2026లో మూడుసార్లు తలపడ్డాయి. వీటిలో ఆర్సీబీ 5 సార్లు విజేతగా నిలిస్తే.. గుజరాత్ టైటాన్స్ 4 సార్లు విజయం సాధించింది. ఆర్సీబీ.. గుజరాత్ టైటాన్స్‌పై అత్యధికంగా ఒక మ్యాచ్‌లో 254 పరుగులు, అత్యల్పంగా 155 పరుగులు చేసింది. గుజరాత్ టైటాన్స్.. బెంగళూరుపై ఒక మ్యాచ్‌లో అత్యధికంగా 205, అత్యల్పంగా 147 పరుగులు చేసింది. గణాంకాల పరంగా చూస్తే.. ఆర్సీబీదే పై చేయిగా ఉంది. ప్రస్తుత సీజన్‌లో ఇప్పటి వరకు మూడు సార్లు ఈ ఇరు జట్లు తలపడితే గుజరాత్ టైటాన్స్ ఒక్కసారే గెలిచింది.

**రాజస్థాన్‌పై విజయంతో ఫుల్ జోష్‌లో..**
క్వాలిఫయర్ 2లో రాజస్థాన్ రాయల్స్‌పై గుజరాత్ టైటాన్స్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సెంచరీతో (104) సత్తా చాటాడు. సాయిసుదర్శన్ (58) హాఫ్ సెంచరీతో రాణించాడు. వీరిద్దరి విజృంభణతో గుజరాత్ అలవోకగా రాజస్థాన్‌పై పైచేయి సాధించింది. అయితే టైటిల్ గెలవాలంటే మరోసారి ఈ జోడీ ఫైనల్ పోరులో తప్పక రాణించాల్సి ఉంటుంది. వీరి తర్వాత జోస్ బట్లర్ మంచి రిథమ్‌లో ఉన్నాడు. ఈ ముగ్గురూ పరుగుల వరద పారిస్తే మాత్రం ఆర్సీబీకి గెలుపు అంత సులభం కాదు.
క్వాలిఫయర్ 2లో రాజస్థాన్‌తో మ్యాచ్ సందర్భంగా గుజరాత్ ప్రధాన పేసర్ మహ్మద్ సిరాజ్ బౌలింగ్ చేస్తూ కుడి భుజం నొప్పితో ఇబ్బంది పడ్డాడు ఫైనల్ సమయానికి అతడు పూర్తిగా కోలుకోకుంటే మాత్రం గుజరాత్‌కు అది పెద్ద సవాలు కానుంది. ఒక వేళ సిరాజ్ గాయం తీవ్రమైనదే అయి అతడు మ్యాచ్‌కు దూరమైతే.. కగిసో రబాడ, ప్రసిద్ధ్ కృష్ణ మీద పేస్ భారం పడే అవకాశముంది.

**ఆత్మవిశ్వాసంతో ఆర్సీబీ..**
డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఆర్సీబీ క్వాలిఫయర్ 1లో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించి ఫైనల్‌కు దూసుకెళ్లింది.వరుసగా రెండో సారీ టైటిల్‌ను సొంతం చేసుకోవాలని చూస్తోంది. విరాట్ కోహ్లి, రజత్ పాటిదార్ అద్భుతమైన ఫామ్‌లో ఉండటం ఆర్సీబీకి కలిసొచ్చే అంశం.దూకుడు మంత్రం జపిస్తున్న వెంకటేశ్ అయ్యర్ బ్యాటింగ్‌లో సక్సెస్ అయితే అది ఆ జట్టుకు అదనపు బలం కానుంది.కృనాల్ పాండ్య అటు బంతితోనూ, ఇటు బ్యాట్‌తోనూ రాణిస్తున్నాడు.ముఖ్యంగా తన స్పిన్ బౌలింగ్‌లో అన్‌ప్లేయబుల్‌గా సంధిస్తున్న బౌన్సర్లకు బ్యాటర్ల దగ్గర సరైన సమాధానమే లేదు.అలాగే సీనియర్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ చక్కటి యార్కర్లు, స్వింగ్‌తో మంచి రిథమ్‌లో ఉన్నాడు.ఏదిఏమైనా.. అహ్మదాబాద్‌లో ఈ సీజన్‌లో సమఉజ్జీలైన ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్ మధ్య పోరు ఆసక్తికరంగా మారనుంది! ఈ రెండు జట్లలో ఏది గెలిచినా దానికది రెండో టైటిల్ కానుంది.




# వినేశ్‌కు నిరాశ

## ఆసియా క్రీడల ట్రయల్స్‌లో ఓటమి



దిల్లీ: స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు తీవ్ర నిరాశ. కోర్టులో పోరాడి ఆసియా క్రీడల సెలక్షన్ ట్రయల్స్‌లో ఆడే అవకాశం దక్కించుకున్న ఆమెకు మ్యాట్‌పై ఓటమి తప్పలేదు. బిడ్డకు జన్మనిచ్చిన పది నెలల్లోనే బరిలో దిగిన వినేశ్.. పునరాగమనంలో సత్తా చాటింది. కానీ విజేతగా మాత్రం నిలవలేదు. సెలక్షన్ ట్రయల్స్‌లో మహిళల 53 కేజీల సెమీఫైనల్లో వినేశ్ 46తో మీనాక్షి గొయత్ చేతిలో ఓడింది. తొలి బౌట్లో జ్యోతిపై 71తో నెగ్గిన వినేశ్.. ఆపై నిషుపై 76తో గెలిచి సెమీస్ చేరింది. ఉత్కంఠ భరితంగా సాగిన క్వార్టర్స్‌లో తొలుత వినేశ్ 05తో వెనకబడింది. రెండో రౌండ్లో అసాధారణంగా పోరాడిన ఆమె.. స్కోరును 66తో సమం చేసింది. చివరికి 76తో విజయం సాధించింది. ఆ మ్యాచ్‌తో తీవ్రంగా అలిసిపోయిన వినేశ్ సెమీస్‌లో మీనాక్షి చేతిలో ఓడింది. సరైన ఫిట్‌నెస్, మ్యాచ్ ప్రాక్టీస్ లేకపోవడం ఆమె అవకాశాలను దెబ్బతీసింది. ''విఫలమయ్యానని బాధపడట్లేదు. వ్యవస్థ మొత్తంపైనే పోరాడా. డ్రా కఠినంగా ఉంది. బలమైన ప్లేయర్లు ఎదురయ్యారు. బరిలో దిగి రెండేళ్లు అయింది. తల్లి అయిన తర్వాత ఆడిన తొలి టోర్నీలో ఈ స్థాయిలో ఆడినందుకు గర్వంగా ఉంది. ఇప్పుడు ఓడానని బాధ లేదు. కఠోరంగా శ్రమిస్తే బలంగా తిరిగొస్తానని తెలుసు'' అని వినేశ్ తెలిపింది. 2024 పారిస్ ఒలింపిక్స్ తర్వాత వినేశ్ భారత్‌కు ఆడలేదు. ట్రయల్స్‌కు ముందు కూడా వినేశ్ అధికారులతో పోరాడాల్సి వచ్చింది. గత నాలుగు అంతర్జాతీయ టోర్నీల్లో 50 కేజీల విభాగంలో ఆడడంతో.. ఇదే డివిజన్‌లో ఆమె బరిలోకి దిగాలని రెజ్లింగ్ సమాఖ్య వినేశ్‌కు సమాచారం ఇచ్చింది. తాను 53 కేజీల విభాగంలోనే ఆడేలా అనుమతించాలని ఆమె పట్టుబట్టింది. తూకం తర్వాత వినేశ్ 53.9 కేజీలు ఉండడంతో ఇదే విభాగంలో ఆమెను ఆడనిచ్చారు.

## ముంబయి పేలవ ప్రదర్శన నేపథ్యంలో.. హార్దిక్ కూడా..



దిల్లీ: ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ పేలవ ప్రదర్శన నేపథ్యంలో కెప్టెన్ హార్దిక్ పాండ్య ఆ జట్టుతో బంధాన్ని తెంచుకోనున్నాడా? ఔననే అంటున్నాయి ఐపీఎల్ వర్గాలు. హార్దిక్ మానసికంగా ఒత్తిడికి గురవడం, పూర్తిగా అలసిపోవడంతో.. ముంబయి ప్లేఆఫ్స్ అవకాశాలు తేలిపోగానే, జట్టును వీడనున్నట్లు ఫ్రాంఛైజీ యాజమాన్యానికి చెప్పినట్లు సమాచారం. హార్దిక్ 2024లో గుజరాత్ నుంచి ముంబయికి వచ్చాడు. రోహిత్ స్థానంలో అతడు కెప్టెన్‌గా ఎంపిక కావడంపై వ్యతిరేకతతో ఉన్న ఎంఐ అభిమానులు అప్పట్లో అతణ్ని హేళన చేశారు. సారథ్య బాధ్యతలు అందుకుని మూడేళ్లు అవుతున్నా జట్టులోని సీనియర్ ఆటగాళ్లతో అతడికి సత్సంబంధాలు లేవని తెలుస్తోంది. దీంతో హార్దిక్ జట్టును వీడాలని నిర్ణయం తీసుకున్నాడట. అయితే వేలంలోకి వెళ్తాడా? ట్రేడింగ్ ద్వారా వేరే జట్టుకు మారుతాడా అన్నది చూడాలి.

# ఆసియా గేమ్స్.. వైభవ్ ఎంట్రీ.. సూర్య, గిల్ మిస్..!

ఈ ఏడాది ఆసియా గేమ్స్‌కు సంబంధించిన బీసీసీఐ అందుబాటులో ఉండే ఆటగాళ్ల జాబితాను సిద్ధం చేసింది. 30 మంది క్రికెటర్లతో కూడిన జాబితాను ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్‌కు అందజేసింది. ఈ గేమ్స్ (Asian Games)కు ఐపీఎల్‌లో అద్భుత ప్రదర్శన చేసిన యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ (Vaibhav Sooryavanshi)ని ఎంపిక చేసింది. ఇక, టీమ్ఇండియా టీ20 జట్టు కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పేర్లను చేర్చలేదు .ఈ ఏడాది సెప్టెంబరు 19 నుంచి అక్టోబరు 4 వరకు జపాన్ వేదికగా ఆసియా క్రీడలు జరగనున్నాయి. అయితే, అదే సమయంలో వెస్టిండీస్‌పై భారత్ స్వదేశంలో సిరీస్ ఖరారు చేసుకుంది. ఇందులో మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్‌లు ఉన్నాయి. దీంతో టీ20ల కోసం రెండు వేర్వేరు జట్లను సిద్ధం చేయాలని బీసీసీఐ (BCCI) ముందుగానే నిర్ణయించుకుంది. వెస్టిండీస్ సిరీస్‌తో పాటు, 2028 ఒలింపిక్స్ గేమ్స్, టీ20 వరల్‌డ్‌కప్ సన్నద్ధత నేపథ్యంలో వర్క్‌లోడ్ దృష్ట్యా సూర్యకుమార్‌ను బీసీసీఐ ఆసియా గేమ్స్‌కు ఎంపిక చేయలేదు. ఇక, శుభ్‌మన్ గిల్ కూడా స్వదేశంలో వన్డేలకు సారథ్య బాధ్యతలు నిర్వహించాల్సి ఉంది. ఇక, జాబితాలో పేసర్ బుమ్రా పేరు ఉన్నప్పటికీ.. తుది జట్టులో అతడిని ఎంపిక చేస్తారా? లేదా? అనేది సందేహమే. సెప్టెంబర్ 27 నుంచి అక్టోబరు 19 మధ్య భారత్‌వెస్టిండీస్ సిరీస్ జరగనుంది.ఆసియా గేమ్స్‌లో ఆడే భారత జట్టు కెప్టెన్ రేసులో శ్రేయస్ అయ్యర్, సంజు శాంసన్, తిలక్ వర్మ పేర్లు వినిపిస్తున్నాయి. స్పిన్నర్లలో కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, హర్ష్ దూబే అందుబాటులో ఉంటారని బీసీసీఐ తెలిపింది. అయితే, తుది జట్టులో వీరిలో ఇద్దరినే ఎంపిక చేసే అవకాశాలున్నాయి.

**30మంది ఆటగాళ్ల జాబితా ఇదే..**
యశస్వి జైస్వాల్, అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్, సంజు శాంసన్, శ్రేయస్ అయ్యర్, రిషభ్ పంత్, హార్దిక్ పాండ్య, రింకు సింగ్, తిలక్ వర్మ, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, అర్‌షదీప్ సింగ్, కుల్‌దీప్ యాదవ్, నితీశ్ కుమార్ రెడ్డి, ప్రసిద్ధ్ కృష్ణ, వరుణ్ చక్రవర్తి, అనుకుల్ రాయ్, ఆయుష్ బదోనీ, హర్ష్ దుబె, ధ్రువ్ జురెల్, ఖలీల్ అహ్మద్, రుతురాజ్ గైక్వాడ్, రవి బిష్ణోయ్, షాబాజ్ అహ్మద్, శివమ్ దుబె, విప్రాజ్ నిగమ్, హర్షిత్ రాణా, యశ్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్



# నీదా.. నాదా



**రెండో టైటిల్‌పై బెంగళూరు, గుజరాత్ గురి, ఐపీఎల్-19 తుదిపోరు నేడే....రాత్రి 7.30 నుంచి**

**కొన్ని జట్లు ఆరంభం నుంచి తేలిపోయాయి.., కొన్ని జట్లు మొదట్లో అదరగొట్టి, తర్వాత తుస్సుమనిపించాయి..**

**కొన్ని జట్లు స్ఫూర్తిదాయక ప్రదర్శనతో ముందంజ వేసి, అసలు సమరాల్లో చేతులెత్తేశాయి.**

**చివరికి టోర్నీలో ఇప్పటిదాకా ఉత్తమ ప్రదర్శన చేసిన రెండు మేటి జట్లే అంతిమ సమరానికి సిద్ధమయ్యాయి.**

**లీగ్ దశలో సమాన విజయాలతో టాప్-2లో నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ మధ్య ఐపీఎల్ 19వ సీజన్ టైటిల్ పోరుకు రంగం సిద్ధమైంది.**

**18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ గత ఏడాది ఐపీఎల్ ట్రోఫీ కల నెరవేర్చుకున్న ఆర్సీబీ, వరుసగా రెండో టైటిల్ పట్టేయాలని పట్టుదల ప్రదర్శిస్తుంటే.. ఐపీఎల్‌లో అడుగు పెట్టిన తొలి ఏడాదే ఛాంపియన్‌గా కావడమే కాక అయిదేళ్లలో మూడో ఫైనల్ ఆడబోతున్న జీటీ కూడా రెండో కప్పుపై కన్నేసింది.**

**మరి ఆదివారం సమవుజ్జీల పోరులా కనిపిస్తున్న ఫైనల్లో అ'ద్వితీయ' విజయాన్నందుకునే జట్టేదో?**

ప్రపంచ క్రికెట్ ప్రేమికుల ఫేవరెట్ లీగ్ ఐపీఎల్‌లో ఈ సీజన్‌కు మిగిలింది ఇంకొక్కటే మ్యాచ్. రెండు నెలల పాటు అభిమానులను ఉర్రూతలూగించిన లీగ్‌లో ఆఖరి పోరుకు వేళైంది. ఆదివారం ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును.. 2022 విజేత గుజరాత్ టైటాన్స్ ఢీకొనబోతోంది. టోర్నీలో అత్యుత్తమ జట్ల మధ్యే ఫైనల్ జరుగుతుండడం.. ఆల్‌రౌండ్ బలంతో సమవుజ్జీల్లా కనిపిస్తున్న టీమ్స్‌లో ఎవరు విజేతగా నిలుస్తారో చెప్పలేని పరిస్థితి ఉండడం ఈ పోరుపై ఆసక్తిని పెంచుతోంది. ఇరు జట్లూ రెండో కప్పు మీదే గురి పెట్టడం విశేషం. తన సొంతగడ్డ అహ్మదాబాద్‌లో ఆడబోతుండడం గుజరాత్‌కు సానుకూలాంశం కాగా.. క్వాలిఫయర్ 1లో ఇదే ప్రత్యర్థిని చిత్తుగా ఓడించడం బెంగళూరు ఆత్మవిశ్వాసాన్ని పెంచేదే.

**ఆ ముగ్గురిని పడగొడితే..** ఈ ఐపీఎల్‌లో మిగతా జట్లతో పోలిస్తే గుజరాత్‌ది అంత బలమైన బ్యాటింగ్ ఆర్డరేమీ కాదు. ముఖ్యంగా మిడిలార్డర్ అయితే లీగ్‌లోనే అత్యంత బలహీనం అని చెప్పొచ్చు. వాషింగ్టన్ సుందర్, నిశాంత్ సింధు, రాహుల్ తెవాతియా, హోల్డర్.. నాలుగో స్థానం నుంచి ఇదీ ఆ జట్టు బ్యాటింగ్ లైనప్. అయినా సరే జీటీ ఇంత నిలకడగా ఆడి, ఫైనల్‌కు వచ్చిందంటే అందుకు ప్రధాన కారణం టాప్3 బ్యాటర్లు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్‌లతో కూడిన ఓపెనింగ్ జోడీ గుజరాత్‌కు అతి పెద్ద బలం. క్వాలిఫయర్2లో బ్యాటింగ్‌కు కాస్త కష్టంగా ఉన్న పిచ్‌పై 215 పరుగుల భారీ లక్ష్యం నిలిచినా, గుజరాత్ ఏమాత్రం ఛేదించేసిందంటే అందుకు గిల్, సుదర్శన్ వేసిన తిరుగులేని పునాదే కారణం. ఈ జోడీ ఏకంగా 167 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. గిల్ సెంచరీ కొడితే, సుదర్శన్ అర్ధశతకం సాధించాడు. లీగ్ దశలో కూడా ఈ జోడీ అనేక మ్యాచ్‌ల్లో జట్టుకు అద్భుత ఆరంభాలందించింది. టోర్నీలో అత్యధిక పరుగుల వీరుల్లో 2, 3 స్థానాల్లో ఉన్నారు గిల్, సుదర్శన్. మూడో నంబర్లో ఆడే బట్లర్ సైతం 500 పైచిలుకు పరుగులు సాధించాడు. కొన్ని మ్యాచ్‌ల్లో అతను కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు. జీటీ బ్యాటింగ్ భారాన్ని చాలా వరకు ఈ ముగ్గురే మోస్తున్నారు. ఈ ముగ్గురూ విఫలమైన రోజు గుజరాత్‌కు ఇబ్బందే. ముఖ్యంగా ఓపెనర్లు త్వరగా ఔటైపోతే జీటీ పనైపోతుంది. క్వాలిఫయర్1లో భారీ స్కోరు సాధించిన ఆర్సీబీ.. గిల్, సుదర్శన్‌లను ఆరంభంలోనే పెవిలియన్ చేర్చి విజయాన్ని ఖాయం చేసుకుంది. ఫైనల్లోనూ ఇలాగే గుజరాత్‌ను దెబ్బ తీయాలని ఆర్సీబీ ప్రయత్నిస్తుందనడంలో సందేహం లేదు. మిగతా బ్యాటర్లలో సుందర్ ఒక్కడే చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్‌లు ఆడాడు. నిశాంత్ సింధు, తెవాతియా, హోల్డర్‌లపై పెద్దగా అంచనాలు లేవు. జీటీ టాప్3 బ్యాటర్లు విఫలమైతే.. మిగతా బ్యాటింగ్ ఆర్డర్ ఏమేర జట్టును నిలబెడుతుందన్నది ప్రశ్నార్థకం.

**ఒకరు పోతే ఇంకొకరు..** బెంగళూరు గత ఏడాది ఛాంపియన్ అయిందన్నా, ఈసారి కూడా ఆధిపత్యం చలాయిస్తూ ఫైనల్ చేరిందన్నా.. అందుకు ప్రధాన కారణం, ఒకప్పట్లా బ్యాటింగ్‌లో ఒకరిద్దరి మీద ఆధారపడే పరిస్థితి లేకపోవడం. ఒకరు పోతే ఇంకొకరు అన్నట్లుగా చాలామంది మ్యాచ్ విన్నర్లుండడం.. ఆరంభం నుంచి చివరి వరకు విధ్వంసం కొనసాగించే ఆటగాళ్లతో బ్యాటింగ్ ఆర్డర్ నిండి ఉండడంతో ఆ జట్టుకు తిరుగులేకుండా పోతోంది. ఆ జట్టులో కాస్త ఆచితూచి ఆడేది కోహ్లి మాత్రమే. సీజన్ ప్రథమార్ధంలో ఫిల్ సాల్ట్ రూపంలో ఆ జట్టుకు విధ్వంసక ఓపెనర్ అందుబాటులో ఉన్నాడు. అతను గాయపడ్డాక ఆర్సీబీ కాస్త ఇబ్బంది పడ్డప్పటికీ.. ఆఖర్లో వెంకటేశ్ అయ్యర్ రూపంలో దూకుడైన బ్యాటర్ కలిసి వచ్చాడు. మూడో స్థానంలో ఆడే దేవ్‌దత్ పడిక్కల్ చెలరేగి ఆడుతున్నాడు. ఇక కెప్టెన్ రజత్ పాటీదార్ ప్రశాంతంగా కనిపిస్తూనే ప్రత్యర్థి బౌలింగ్‌ను ఊచకోత కోస్తాడు. క్వాలిఫయర్‌లో అతనెలా రెచ్చిపోయాడో తెలిసిందే. ఇంకా టిమ్ డేవిడ్, జితేశ్ శర్మ, కృనాల్ పాండ్య, రొమారియో షెపర్డ్‌ల రూపంలో ఇన్నింగ్స్‌కు మెరుపు ముగింపునివ్వగల బ్యాటర్లు ఆర్సీబీకి ఉన్నారు. ఎక్కువమంది హిట్టర్లు ఉండడం వల్ల ఆ జట్టు స్కోరు వేగం ఏ దశలోనూ తగ్గదు. లక్ష్యాలు పెద్దవైనా ఆ జట్టు తొణకదు. 200 పైచిలుకు స్కోర్లు చేయడం, 200+ లక్ష్యాలను ఛేదించడం ఆర్సీబీ అలవాటుగా మార్చుకుంది. ఈ సీజన్లో ఒక్క మ్యాచ్‌లో మాత్రమే ఆ జట్టు బ్యాటింగ్ ఆర్డర్ పూర్తిగా విఫలమైంది. అది ఫైనల్ ప్రత్యర్థి గుజరాత్‌తోనే కావడం గమనార్హం. ఆర్సీబీ 155 పరుగులకే పరిమితమైన ఆ మ్యాచ్‌లో జీటీ 4 వికెట్ల తేడాతో నెగ్గింది. మరోసారి అలా కుప్పకూల్చితే తప్ప.. జీటీకి ఆర్సీబీ బ్యాటర్ల నుంచి ఇబ్బందులు తప్పకపోవచ్చు.

**'కింగ్' ముద్ర వేస్తాడా?....** వయసు పెరిగే కొద్దీ బ్యాటర్ల ఫామ్ తగ్గుతుంటుంది. మధ్యలో కోహ్లి సైతం ఇలా ఇబ్బంది పడ్డవాడే. కానీ మళ్లీ లయ అందుకున్న కింగ్.. రెండేళ్లుగా చెలరేగి ఆడుతున్నాడు. ఐపీఎల్‌లో కూడా అతను నిలకడగా రాణిస్తున్నాడు. యువ బ్యాటర్ల హవా సాగుతున్న లీగ్‌లో బలమైన ముద్ర వేసిన సీనియర్ బ్యాటర్లలో అతను ముందున్నాడు. ఈ సీజన్లో కోహ్లి 600 పరుగులు చేయడం విశేషం. గత ఏడాది ఫైనల్లో ఆర్సీబీ జట్టులో 43 పరుగులతో అతనే టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. ఈ సీజన్ క్వాలిఫయర్‌లో కూడా 43 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఆర్సీబీ జట్టులో కోహ్లి ఒక ఎండ్‌లో యాంకర్ పాత్ర పోషిస్తుంటే.. మిగతా బ్యాటర్లందరూ రెచ్చిపోయి ఆడేస్తుంటారు. అయితే ఈ సీజన్లో పరిస్థితులను బట్టి కోహ్లి సైతం చెలరేగుతున్నాడు. వేగంగా ఆడలేడన్న విమర్శలకు చెక్ పెడుతూ 164.38 స్ట్రైక్ రేట్ నమోదు చేశాడు. పెద్ద మ్యాచ్‌ల్లో అంచనాలను అందుకుంటూ రాణించడం విరాట్‌కు అలవాటే. ఆదివారం కూడా 'కింగ్' తనదైన శైలిలో చెలరేగుతాడని అభిమానులు ఆశిస్తున్నారు.

**బంతితో.. నువ్వానేనా!...** ఈ ఐపీఎల్‌లో ఉత్తమ బౌలింగ్ దళాలున్న జట్లలో బెంగళూరు, గుజరాత్ ముందు వరుసలో ఉంటాయి. బ్యాటింగ్ ఎంత బలంగా ఉన్నా, బౌలింగ్ బలహీనంగా ఉన్న ఏ జట్టూ ఇక్కడిదాకా రాలేదు. బౌలింగ్ విషయంలో రెండు జట్లూ సమవుజ్జీలే. లేటు వయసులో అద్భుత ప్రదర్శన చేస్తున్న ఆర్సీబీ పేసర్ భువనేశ్వర్ ఈ సీజన్లో ఆశ్చర్యపరిచే నిలకడను చూపించాడు. తన స్వింగ్‌తో మేటి బ్యాటర్లను కంగారెత్తిస్తూ వికెట్లు తీశాడు. అతను పొదుపుగానూ బౌలింగ్ చేస్తున్నాడు. కొంచెం ఆలస్యంగా జట్టుతో కలిసిన హేజిల్‌వుడ్ (13 వికెట్లు) జట్టుకు ఎంతో విలువ చేకూరుస్తున్నాడు. రసిఖ్ (16 వికెట్లు) రూపంలో మరో ఆణిముత్యం లాంటి పేసర్ ఆర్సీబీకి దొరికాడు. స్పిన్‌లో ఆర్సీబీ కాస్త బలహీనం. స్పిన్‌ను పేస్‌లా వేసే కృనాల్ (13)కు తోడు సుయాశ్ ఆ జట్టుకు అందుబాటులో ఉన్నారు. ఇక గుజరాత్ టైటాన్స్‌కు కూడా పేస్‌లో తిరుగులేదు. టోర్నీలో నంబర్‌వన్ బౌలర్‌గా కొనసాగుతున్న కాగిసో రబాడకు తోడు మహ్మద్ సిరాజ్ (18 వికెట్లు), జేసన్ హోల్డర్ (17)లతో గుజరాత్ పేస్ దళం ఎంతో బలంగా కనిపిస్తోంది. ఈ సీజన్లో అంత గొప్పగా రాణించకపోయినా రషీద్ ఖాన్ రూపంలో నాణ్యమైన స్పిన్నర్ ఆ జట్టుకు అందుబాటులో ఉన్నాడు. మరి అవతలి జట్టు బ్యాటర్లకు అడ్డుకట్ట వేయడంలో ఈ రెండు బౌలింగ్ దళాల్లో ఏది ఎక్కువ విజయవంతం అవుతుందో చూడాలి.

**శుభ్‌మన్ గిల్, గుజరాత్ సారథి ....** ''అహ్మదాబాద్‌లో ఆడడం వల్ల కొన్ని సానుకూలతలు ఉంటాయి. ఈ మైదానం, పిచ్ మాకు బాగా అలవాటు. ఇక్కడ ఎలా ఆడాలో మాకు తెలుసు. కానీ దాని వల్లే గెలవలేం. ఫైనల్లో మానసిక బలమే కీలకం. ఇందులో ఎవరు బలంగా ఉంటారో వాళ్లే గెలుస్తారు''

**ఇటు.. అటు టాప్‌లో వీళ్లే..** ఈ ఏడాది ఫైనల్ చేరిన జట్లలోని ఆటగాళ్లే అత్యధిక పరుగులు, వికెట్ల జాబితాలో ఆధిపత్యం చలాయిస్తున్నారు. శుభ్‌మన్ గిల్ 15 మ్యాచ్‌ల్లో 722 పరుగులతో రెండో స్థానంలో ఉండగా.. సాయి సుదర్శన్ 16 మ్యాచ్‌ల్లో 710 పరుగులతో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. అగ్రస్థానంలో ఉన్న వైభవ్ సూర్యవంశీ (16 మ్యాచ్‌ల్లో 776)ని అధిగమించడానికి వీళ్లిద్దరికీ అవకాశముంది. ఆర్సీబీ తరపున కోహ్లి (15 మ్యాచ్‌ల్లో 600) అగ్రస్థానంలో ఉన్నాడు. గుజరాత్ ప్రధాన ఫాస్ట్‌బౌలర్ రబాడ (16 మ్యాచ్‌ల్లో 28 వికెట్లు) పర్పుల్ క్యాప్ కోసం పోటీలో ఉన్నాడు. ఆర్సీబీ పేసర్ భువనేశ్వర్ 15 మ్యాచ్‌ల్లో 26 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నాడు.

**తుది జట్లు (అంచనా) ...** బెంగళూరు: కోహ్లి, వెంకటేశ్/సుయాశ్, పడిక్కల్, రజత్ పాటీదార్ (కెప్టెన్), కృనాల్, టిమ్ డేవిడ్, జితేశ్, భువనేశ్వర్, హేజిల్‌వుడ్, డఫీ, రసిఖ్ సలామ్; గుజరాత్: శుభ్‌మన్ (కెప్టెన్), సాయి సుదర్శన్, బట్లర్, నిశాంత్, వాషింగ్టన్ సుందర్, తెవాతియా/సాయికిశోర్, హోల్డర్, రషీద్, రబాడ, సిరాజ్, ప్రసిద్ధ్.

**21,,...** ఈ సీజన్ లీగ్ దశ ముఖాముఖి మ్యాచ్‌ల్లో బెంగళూరు, గుజరాత్ చెరో విజయం సాధించాయి. క్వాలిఫయర్ 1లో జీటీపై ఆర్సీబీ పైచేయి సాధించింది.